





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 322 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 27 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :322 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 27 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur





### గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు

## ప్రమాణ స్వీకారం

**పెన్ పవర్ డెస్క్:**గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ఈ రోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.



## 'త్వరలో భూ సమస్యలు పరిష్కరిస్తాం'..

### మంత్రి అనగాని కీలక వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:** మొగల్తూరు మండల పరిధి కాళీపట్నం భూ సమస్యల పరిశీలన చేసి త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ క్రమంలో (శనివారం) నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాళీపట్నం జమిందారి భూముల శాశ్వత హక్కు పట్టాలు,

వివరాలు 2లో..

# టార్గెట్ బ్రాండ్ ఏపీ!



- పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటన
- నిన్న రాత్రికి చంద్రబాబు బృందం పయనం
- ప్రవాస భారతీయులతో భేటీ కానున్న సీఎం

### సింగపూర్ పర్యటన వేళ సీఎం

## చంద్రబాబు కీలక ప్రకటన

సింగపూర్ పర్యటనపై ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విశ్వసనీయ భాగస్వామి సింగపూర్ అని పేర్కొన్నారు. ఆదివారం సింగపూర్ మంత్రులు, పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్నారు. సహకారం, సహవికాసం, శాశ్వత భాగస్వామ్యమే ఎజెండాగా ఈ పర్యటన సాగనుందని తెలిపారు. అంతర్జాతీయ వేదికపై APకి గుర్తింపు తెస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇదిలా ఉంటే.. సింగపూర్ పర్యటనలో భాగంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు పలువురు వ్యాపారవేత్తలు,

వివరాలు 2లో..

**ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు సిద్దమవు తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా సీఎం ఈ పర్యటనకు వెళుతున్నారు. ఈ మేరకు నిన్న సచి వాలయంలో ఆయన అధికారులతో తన సింగపూర్ పర్యటన గురించి సమీక్షించారు. ఐదు రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటిస్తారు. అక్కడ ఇన్ఫ్రా ప్రాజెక్టులు, లాజిస్టిక్ కేంద్రాలను సీ చంద్రబాబు సందర్శించ నున్నారు. ఆయా సంస్థల యజమానులతో భేటీ అవ్వడం ద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు తీసుకురావచ్చని భావిస్తున్నారు. సింగపూర్ లోని ప్రవాస భారతీయులను సైతం సీఎం కలిసే అవకాశం ఉంది. ఏపీ అభివృద్ధి కోసం ముందుకు రావాలని వారిని సీఎం కోరే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో సత్సంబం ధాలను పునరుద్ధరించడమే తన సింగపూర్పర్యటన లక్ష్యమని మొన్న సీఎం చంద్రబాబు కేబినెట్ సమావేశంలో మంత్రులకు స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులను, మౌలిక సౌకర్యాల అభివృద్ధిని ప్రోత్సహించే కీలక ఒప్పందాలను కుదుర్చుకోవాలని ఆయన భావిస్తున్నారు. మళ్లీ ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికార హెూదాలో చంద్రబాబు తొలిసారి సింగపూర్ ౖ వెళుతున్నారు. చంద్రబాబు వెంట మంత్రులు పి.నారాయణ, నారా లోకేశ్, టి.జి. భరత్, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవికుమార్ బృందం సింగపూర్వో ళ్లనున్నారు.**

**గత టీడీపీ ప్రభుత్వంలో సత్సంబంధాలు**

విభజిత ఆంధ్రప్రదేశ్ తొలినాళ్లలో ఏపీకి సింగపూర్ తో సత్సంబంధాలు ఉన్నాయి. చంద్రబాబు గత పాలనలో అమరా వతి నగర నిర్మాణంలో సింగపూర్ సంస్థలు కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా అమరావతి నిర్మాణాలకు డిజైన్లు అక్కడే రూపొందించారు. సింగపూర్లోని అధునాతన టెక్నాలజీ, స్మార్ట్ సిటీ సాంకేతికతను రాష్ట్రంలో అమలు చేయడానికి అప్పట్లో చంద్రబాబు కృషి చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని నిర్లక్ష్యం చేసింది. మూడు రాజధానుల పేరుతో అమరావ తిలో నిర్మాణాలను పట్టిం లేదు. దీంతో సింగపూర్ ధులు సైతం మిన్నకుం డిపోయారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్తో సత్సంబం దాలను పునర్నిర్మించా లని చంద్రబాబు భావిస్తు న్నారు. ఈ పర్యటన విజ యవంతమైతే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, మౌలిక సౌకర్యాల విస్తరణ సాధ్య చుకో ప్రతిని మవుతుందని ఆయన భావిస్తు న్నారు.

**రేపు సింగపూర్లో తొలి సమావేశం**

నిన్న రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఇవాళ ఉదయం 6 గంటలకు సింగపూర్ కు సీఎం బృందం చేరుకుం టుంది. మొదటి రోజు సింగపూర్ లో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో సీఎ పాల్గొంటారు. సింగపూర్ తో పాటు మలేషియా,

ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ సహా పలు దేశాల తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి 1500 మంది ప్రతినిధులు రానున్నారు. సింగపూర్ లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో సదస్సుకు ఏర్పాట్లు చేశారు. నిరుద్యోగ యువతకు ఇండియాలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు, కల్పించడంపై చర్చిస్తారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరనున్నారు. స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సీఎం బృందం సందర్శించను న్నారు

### వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు

- సీఎం రమేశ్ కు రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారన్న కేటీఆర్!
- రేవంత్ పై బురద చల్లడం కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారన్న సీఎం రమేశ్
- కేటీఆర్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే. దీనిపై సీఎం రమేశ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారంటూ కేటీఆర్ మాట్లాడుతున్న దాంట్లో నిజం లేదని సీఎం రమేశ్ స్పష్టం చేశారు. తనపై చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల బహిరంగ చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కోసం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయన్న భయం కేటీఆర్ లో కనిపిస్తోందని అన్నారు. ఏపీలో జగన్ కు ఇంటి పోరు ఉన్నట్టే, కేటీఆర్ కు కూడా ఇంటి సమస్య ఉన్నట్టుందని సీఎం రమేశ్ వ్యాఖ్యానించారు. నాడు కవిత జైల్లో

వివరాలు 2లో..

## క్వాష్ పిటిషన్ వేశా.. విచారణకు రాలేను

### మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్



**పెన్ పవర్ డెస్క్:** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ విచారణకు గైర్హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇటీవల పోలీసులు.. ఆయన ఇంటికి నోటీసులు అంటించారు. ఇందులో భాగంగా శనివారం విచారణ చేయాల్సి ఉంది. అయితే ఈ విచారణకు ఆయన హాజరుకాలేదు. ఈ కేసులో తాను కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశానని, విచారణకు రాలేనని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.ఇక ఇదే కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో జరిగిన

వివరాలు 2లో..

## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

- 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే
- ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం
- మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు
- ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం



**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ,

వివరాలు 2లో..

## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం
- నీటి మట్టం పెరగడంతో స్నాన ఘట్టాల వద్ద వరద నీటిలో మునిగిన మెట్లు
- వరద ప్రవాహంతో నీటిమట్టం ఇంకా పెరుగుతుందంటున్న అధికారులు



తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి

వివరాలు 2లో..

## ఐటీ పార్కు హైదరాబాద్, బెంగళూరు వెళుతోంటే మీకేం పట్టడం లేదు!

- నిర్వహణ లోపం వల్ల హింజేవాడిలోని ఐటీ పార్కు తరలిపోతోందంటూ ఆందోళన
- మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నామని అసహనం
- హింజేవాడిలో 2,800. ఎకరాల్లో రాజీవ్ గాంధీ ఐటీ పార్కు



**పెన్ పవర్ డెస్క్:**మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. నిర్వహణ లోపం కారణంగా హింజేవాడిలోని ఐటీ పార్కు హైదరాబాద్, బెంగళూ రుకు తరలిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం

వివరాలు 2లో..

## ఆ రోజు జనసేన నుంచి అందుకే బయటికొచ్చాను

- గతంలో జనసేన పార్టీలో చేరిన లక్ష్మీనారాయణ
- పవన్ వైఖరితో నచ్చక బయటికి!
- పవన్ మళ్లీ సినిమాల్లోకి వెళ్లడం తనకు నచ్చలేదని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీ నారాయణ ఓ పాడ్ కాస్ట్ లో ఆసక్తికర అంశాలు వెల్లడించారు. గతంలో ఉద్యోగ విరమణ చేసిన తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో విశాఖ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత జనసేన నుంచి బయటికి వచ్చి పవన్ కల్యాణ్ పై తీవ్ర విమర్శలు చేశారు.

వివరాలు 2లో..

## గత ప్రభుత్వం ఆ పనులను మధ్యలోనే నిలిపివేసింది



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ (శనివారం) విజయవాడలో పర్యటించారు. ఈ క్రమంలో పుల్లేటి కట్ట, దర్శి పేట అవుట్ ఫాల్ డ్రెయిన్లు, బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ దిగువున వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, ఆటో నగర్ డంపింగ్ యార్డ్‌లను మంత్రి పరిశీలించారు. అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని VMC కమిషనర్ కు ఆదేశించారు. ఈ క్రమంలో ఇళ్లు కోల్పోయిన వారికి టిడ్కో ఇళ్లు ఇచ్చేలా ఆదేశాలు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రెచ్చిపోతే అంతే?

**కౌశిక్ రెడ్డి కోరి వివాదాలను కొని తెచ్చుకుంటున్నాడా? అలాగయితేనే?**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివాదాలకు కేరాఫ్ గా మారారు. ఆయన చేసే వ్యాఖ్యలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంటుంది. హుజూరాబాద్ నియోజకవర్గంలో తొలిసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా 2023 ఎన్నికల్లో పోటీ చేసిన పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నుంచి కాంట్రవర్సీతోనే వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ప్రచారంలోనూ తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని మరీ ఓటర్లను బెదిరించారని ఆయనపై ఆరోపణలు వినిపించాయి. అయితే ఆయన చివరకు గెలవడంతో ఆ వివాదంతోనే విజయం దక్కించుకున్నాడన్న ముద్ర కూడా పడింది. ఇక పాడి కౌశిక్ రెడ్డి గెలిచినప్పటికీ బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ప్రతిపక్షంలో ఉండాల్సి వచ్చింది.

**రెండేళ్ల నుంచి దూకుడుగా...**

గత రెండేళ్ల నుంచి మిగిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కంటే ఒకింత దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలు సయితం ఒకింత సంయమనం పాటిస్తున్నాపాడి కౌశిక్ రెడ్డి మాత్రం అధినాయకత్వం మెప్పుకోసమో.. మరి వచ్చే ఎన్నికలలో అధికారంలోకి వస్తే మంత్రి పదవి దక్కించుకోవడానికో తెలియదు కానీ ఒకింత స్పీడ్ గానే వ్యవహరిస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఆయన చేసే విమర్శలు ప్రత్యర్థులకు సయితం వెగటు పుట్టించేలా కనిపిస్తున్నాయి. పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడు కావడంతో ఆయన మరింత రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారని గులాబీ పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుల్లో అంటున్నారంటే ఏ మేరకు ఆయన కామెంట్స్ ఉన్నాయన్నది అర్థమవుతుంది.

**అనేక కేసులు...**

అనేక సార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, పోలీసులపై దురుసుగా వ్యవహరించడంపై కూడా కేసులు నమోదయ్యాయి. తాజాగా పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనే విమర్శలు చేశారు. రేవంత్ ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేయిస్తూ వారిని బ్లాక్‌మెయిల్ కు దిగారంటూ ఆరోపణలు చేశారు. అర్థరాత్రి వేళ అక్కడకు ఎందుకు వెళుతున్నారని రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలకు కూడా దిగారు. రాజకీయ విమర్శలు వరకూ ఓకే.. కానీ ఏకంగా ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేసేటప్పుడు కూడా పాడి కౌశిక్ రెడ్డి సంయమనం పాటించకపోవడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. రేపో మాపో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం కూడా లేకపోలేదు.

**నివాసం వద్ద భారీ భద్రత...**

అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఎన్.ఎస్.యూ.ఐ, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటి ముట్టడికి పిలుపు నివ్వడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరగడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోవడం, అటు ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎన్.ఎస్.యూ.ఐ కార్యకర్తలు కౌశిక్ రెడ్డి ఇంటి ముట్టడికి బయలుదేరడంతో పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కౌశిక్ రెడ్డి కోరి వివాదాలను కొని తెచ్చుకుని బీఆర్ఎస్ లో తిరుగులేని లీడర్ గా ఎదగాలన్న ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో చూడాల్సి ఉంది.

# టార్గెట్ బ్రాండ్ ఏపీ!

- మొదటి పేజీ తరువాయి

పలు సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ అవుతారు. జూన్ 27వ తేదీ సింగపూర్ తెలుగు దయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా అనే కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్‌తో పాటు పలుదేశాలకు చెందిన తెలుగు పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు హాజరుకానున్నారు. అనంతరం సింగపూర్‌లోని వన్‌వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూలులో %ూూ చీ=% ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

## ఐటీ పార్కు హైదరాబాద్, బెంగళూరు వెళుతోంటే మీకేం పట్టడం లేదు!

- మొదటి పేజీ తరువాయి

ఆయన పుణే సమీపంలోని పింప్రీ చించ్వాడ్‌లో పలు ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.అక్రమ నిర్మాణాల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గణేశ్ జంబూల్కర్ అజిత్ పవార్‌తో మాట్లాడారు. ప్రజా సమస్యలపై మీడియా ఎదుటే సర్పంచ్ ప్రశ్నించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నామని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హింజేవాడి నుంచి ఐటీ పార్క్ బెంగళూరు, హైదరాబాద్‌కు తరలిపోతున్నప్పటికీ మీకు ఏమీ పట్టడంలేదని ఆయన మండిపడ్డారు. మరోవైపు, కెమెరాలను ఆపాలని ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు.

కాగా, మహారాష్ట్రలోని హింజేవాడిలో 2,800 ఎకరాల్లో రాజీవ్ గాంధీ ఐటీ పార్కు ఉంది. అందులో 800 కంపెనీలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

## గత ప్రభుత్వం ఆ పనులను మధ్యలోనే నిలిపివేసింది

- మొదటి పేజీ తరువాయి

జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విజయవాడ సిటీ లో వర్షపు నీరు, మురుగు నీరు బయటకు వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014లోనే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ పనులను గత వైసీపీ ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని అన్నారు. 10 అడుగులు ఉండాల్సిన చోట డ్రెయిన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి. నగరంలో చాలా చోట్ల డ్రెయిన్లు ఆక్రమణలకు గురయ్యాయని మంత్రి తెలిపారు. కొందరు కాలువల్లో ప్రహరీ గోడలు నిర్మించారు. అలాంటి చోట్ల వెడల్పు చేయకుంటే విజయవాడ ప్రజలకు ఇబ్బందులు తప్పవు అని మంత్రి హెచ్చరించారు.

ఈ తరుణంలో ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలని కమిషనర్‌ను మంత్రి నారాయణ ఆదేశించారు. ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతినిధులు వారితో మాట్లాడతారు. పేదలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదని.. ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. వీఎంసీ, సీఆర్డీయే నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. బుడమేరు ఆక్రమణలపై ఇరిగేషన్ శాఖ సాంకేతిక కమిటీ వేసింది. బుడమేరు విషయంలో రెండు రకాల ప్రతిపాదనలున్నాయి. ఇరిగేషన్ అధికారులతో కార్పొరేషన్ అధికారులు సమన్వయం చేసుకుని త్వరలో నిర్ణయం తీసుకుంటారని మంత్రి నారాయణ వెల్లడించారు.

## ఆ రోజు జనసేన నుంచి అందుకే బయటికొచ్చాను

- మొదటి పేజీ తరువాయి

తాజాగా పాడ్ కాస్ట్ లో ఆనాటి పరిణామాలను పంచుకున్నారు. "నేను సినిమా రంగాన్ని వదిలేసి వచ్చాను... మీరు ఉద్యోగం వదిలేసి వచ్చారు... మనం కలిసి పనిచేద్దాం... పూర్తి సమయం రాజకీయాలకే కేటాయిద్దాం అని పవన్ కల్యాణ్ అనేవారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ విధానంతో 2019 ఎన్నికలకు వెళ్లాం. అప్పుడు మాకు ఆరు శాతం ఓట్లు వచ్చాయి. కానీ ఆ తర్వాత ఆయన (పవన్ కల్యాణ్) మళ్లీ సినిమాలు చేయాలని నిర్ణయించారు. రాజకీయ పరిస్థితులు మార్చేందుకు అందరం కలిసి పనిచేద్దామని చెప్పి, ఇప్పుడిలా సినిమాల్లోకి వెళ్లిపోతే పార్టీ సిద్ధాంతాలు బలహీనపడతాయని భావించాను. అందుకే నేను జనసేన పార్టీ నుంచి బయటికి వచ్చేశాను" అని వివరించారు.

## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

- మొదటి పేజీ తరువాయి

నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.

చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

## 'త్వరలో భూ సమస్యలు పరిష్కరిస్తాం'..

- మొదటి పేజీ తరువాయి

22ఎ భూ సమస్యలు, అన్ సెటిల్డ్ ఎస్టేట్ భూ సమస్యలకు సంబంధించి జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి అనగాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళీపట్నం రెవిన్యూ గ్రామం పరిధిలో ఉన్న జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు అధ్యయనం చేసి త్వరలో పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా భూమికి సంబంధించిన హక్కు పత్రాలు ఉన్న కేసులు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏ విధమైన పత్రాలు లేని హక్కుదారులకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇనామ్ ఎస్టేట్ అబాలిషన్ చట్టం కు సంబంధించి 130 సమస్యలు పరిశీలనలో ఉన్నాయని, వాటిని సామరస్యంగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.

22-ఎ నిషేదిత భూ జాబితాలో పొరపాటుగా భూములు నమోదు అయి ఉంటే వాటిని పరిశీలించి తొలగించడానికి జిల్లా కలెక్టర్ కు అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. నరసాపురం గ్రామీణ మండలం లో గతంలో ఇచ్చిన జిరాయితీ భూములు సింగోడియన్ ద్వారా ఇచ్చిన పట్టాదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అని మంత్రి తెలిపారు. కాళీపట్నం ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కూడా చేసేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో రైతులు లేవనెత్తిన పలు భూ సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కాళీపట్నం జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవడం జరిగిందని మంత్రికి వివరించారు. కాళీపట్నం రెవెన్యూ గ్రామ పరిధిలో జమీందారీ భూములకు సంబంధించిన హక్కుల సమస్యల గురించి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, నరసాపురం ఆర్డీవో దాసి రాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పొత్తూరి రామరాజు, మొగల్తూరు తహసీల్దార్ రాజ్ కిషోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నప్పుడు కేటీఆర్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన సంగతి... కేసులు ఎత్తివేస్తే బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

## క్వాష్ పిటిషన్ వేశా.. విచారణకు రాలేను

- మొదటి పేజీ తరువాయి

విచారణకు హాజరయ్యారు. మరో ముగ్గురు వైసీపీ నేతలు హరిప్రసాద్, రాధాకృష్ణ, అనురూపరెడ్డిని సైతం పోలీసులు విచారించారు.

## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు.ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

## అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు: నారా లోకేశ్

**గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం**

**హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్**



సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "నేడు గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఉభయ సభల సంయుక్త కమిటీల ఏర్పాటు...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సంయుక్త కమిటీలను నేడు ప్రకటించారు. 2025-26 గానుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన సంయుక్త కమిటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు. సదుపాయాల కమిటీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ, అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ, అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ, మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ, అనుగత చట్ట నిర్మాణ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ, గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేశారు.

**ఆయా కమిటీలకు చైర్మన్లు/చైర్ పర్సన్లు వీరే...**

1. సదుపాయాల కమిటీ- అయ్యన్నపాత్రుడు
2. వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ- అయ్యన్నపాత్రుడు
3. అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ- కుమార్ రాజా వర్ల
4. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ- మిరియాల శిరీషా దేవి
5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ- మహ్మద్ నజీర్ అహ్మద్
6. మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ- గౌరు చరితారెడ్డి
7. అనుగత చట్ట నిర్మాణ కమిటీ- తోట త్రిమూర్తులు
8. వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ- బీదా రవిచంద్ర
9. గ్రంథాలయ కమిటీ- పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

# డిఎస్ పి ల మృతికి సంతాపం



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 26 :** శనివారం రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు డిఎస్ పి ల మృతి పట్ల జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ, జిల్లా రహదారి భద్రత కమిటీ నివాళులు అర్పించింది. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేసింది. మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, ఏఎస్పీ అంకిత సురాన , జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, పాలకొండ డిఎస్పీ ఎం రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# చీఫ్ ఎడిటర్ సందీప్ కుమార్‌పై తప్పుడు ఆరోపణలు

## నేరచరిత్ర గల రామరాజు పై చర్యలు తీసుకోవాలి



**నిర్మాణంలో ఉన్న ఈ భవనం రామరాజు ఒక్క పైసా ఏ బ్యాంకు నుంచి లోన్ తీసుకోకుండా నిర్మిస్తున్నారంటే అది మీ ఊహకి వదిలేస్తున్నాం**

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, విశాఖపట్నం/ ఆరిలోవ, జూలై 26:** సిటిజెన్ టైమ్స్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ కంచర్ల సందీప్ కుమార్ పై అసత్య ప్రచారం చేస్తూ, తప్పుడు కేసులతో వేధింపులకు పాల్పడుతున్నారని ప్రెస్ క్లబ్ వేదిక గా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వివరాల్లోకి వెళ్తే**

ఆరిలోవకు చెందిన నేరచరిత్ర గల వ్యక్తి జర్నలిస్ట్ గా అవతారం ఎత్తిన పోలవరపు రామరాజు గోడ మీద పిల్లి చందంగా వ్యవహరిస్తున్నాడని, అతనిపై అలాగే అతను ఆస్తులు పై పబ్లిక్ లిటిగేషన్ ఇంట్రెస్ట్ తో త్వరలో హైకోర్టులో పిల్ వేస్తున్నానని అన్నారు. ప్రెస్ మీట్‌లో మాట్లాడిన సందీప్, "నా ఎదుగుదలను ఓర్చుకోలేక రామరాజు తప్పుడు కథనాలు, వీడియోలు రూపొందించి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారని. నేను కొనుగోలు చేసిన స్థలాన్ని తన పేరున రిజిస్టర్ చేయమని ఒత్తిడి చేశాడని. నిరాకరించగానే, తనపై బలవంతపు ఆరోపణలు చేస్తూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశాడు" అని వివరించారు.

**సందీప్ తెలిపిన వివరాల ప్రకారం,**

మొదటగా తాను కొన్న స్థలంపై తప్పుడు యాజమాన్యాల పేరుతో రిజిస్టర్ చేయించుకున్నావని సందేహాలు సృష్టించి,

తర్వాత అతనికి రిజిస్ట్రేషన్ చేయకపోతే కేసులు పెడతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని, మరికొన్ని రోజులకు ఆరిలోవ పరిసర ప్రాంతాలలో ఉన్న కొంత మంది రిపోర్టర్లను రామరాజుకు మద్ధతుగా కూడా గట్టుకొని, నాపై ఒత్తిడి తెచ్చాడని, చివరికి తాను కొన్న స్థలం విషయం లో మోసపోయానని తెలుసుకుని, నాకు ఆర్థికంగా నష్టం జరిగిన ఆ స్థలం రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకున్నప్పటికీ, రామరాజు ప్రమేయంతో 8 నెలల తర్వాత తనపై కేసు నమోదయిందని అన్నారు. ఈ కేసు కు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకుండా నాపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని సందీప్ పేర్కొన్నాడు. ఐతే నాపై వచ్చినటువంటి పిర్యాదులు ఏవీ కూడా వాస్తవం కాదని సందీప్ వివరంగా ఖండించాడు, ఇకనైనా సంబంధిత స్టేషన్ అధికారులు వాస్తవాలు తెలుసుకుని మరింత లోతుకెళ్లి ఈ కేసు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ జరిపితే నిజానిజాలు బయటకు వస్తాయని సందీప్ అభిప్రాయపడ్డారు. అలాగే, రామరాజు అదే స్థలాన్ని తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో తన భార్య పేరు మీద రిజిస్టర్ చేసుకున్నట్టు తెలిసిందని, వారసుల సంతకాలు లేకుండానే ఈ ప్రక్రియ జరిగిందని సందీప్ ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని కోరారు.

### నేర చరిత్ర కలిగిన పోలవరపు

రామరాజుపై ఇప్పటికే 7 నేరకేసులు, అందులో 2 కేసుల్లో శిక్షలు విధించబడ్డాయని, ఆయన్ని గురించి పరిశీలిస్తే జిల్లాలో పలువురు అధికారులపై, ప్రజాప్రతినిధులపై తప్పుడు కేసులు పెట్టి బెదిరించే చరిత్ర ఉన్నట్టు తెలిసిందని..? తెలిపారు.

"ఒక జర్నలిస్టుని ఈ స్థాయిలో వేధించిన వ్యక్తి సామాన్యులపై ఎంత దారుణంగా వ్యవహరిస్తాడో ఊహించండి. నా గత రాజకీయ అనుభవాల వల్ల అప్పట్లో నాపైనా కొన్ని కేసులు ఉన్నా అవేవీ నిరూపించబడలేదని. నన్ను హంతకుడిగా చిత్రీకరించాలన్న ఆ వ్యక్తి ప్రయత్నాన్ని పబ్లిక్ గా ఖండిస్తున్నానని," అని సందీప్ స్పష్టం చేశారు. చివరగా, "నాపై నేరుగా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని. చట్టపరంగానే ముందుకు సాగుతాను అని, రామరాజుపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ విజ్ఞప్తి చేశారు.

# పి4 పనులు సమర్ధవంతంగా చేపట్టాలి





- ఆధార్ నమోదు వేగవంతం చేయండి
- గృహనిర్మాణాలపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 26:**పి4 పనులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం కలక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పి4, ఆధార్ డ్రైవ్ స్టేటస్, స్వర్ణ ఆంధ్ర, గృహనిర్మాణాలు, ఆది కర్మయోగి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ నమోదు వేగవంతం చేయాలని గృహనిర్మాణాలపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గం స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారులకు నియమించడం జరిగిందన్నారు.సోమవారం నుండి జిల్లాలో పి4 విజన్ యాక్షన్ యూనిట్ పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ప్రతీ శనివారం సాయంత్రం రివ్యూ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మండల ప్రత్యేక అధికారి వారానికి ఒక్క రోజు మండలంలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించాలన్నారు.గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను గుర్తించాలని సూచించారు. పి4 కి సంబంధించి సోమవారం 11.00 గంటలకి పత్రికా సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులతో అన్నారు. జిల్లాలో సుమారు 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారంతా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. బంగారు కుటుంబాల దత్తతపై అవగాహన కల్పించాలన్నారు. మార్గదర్శి నమోదు పెద్ద ఎత్తున జరిగేలా అందరు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యా, వైద్యం, రహదారులు, జీవన ప్రమాణాలు మార్గాలుగా తీసుకోవాలన్నారు. పనులకు గ్రామ స్థాయి నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో పి4 సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ ఒక కుటుంబానికి సోమవారం దత్తత తీసుకోవడం హర్షదాయకమన్నారు.ఆధార్ నమోదు మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ అన్నారు. అందుకు సంబంధించి ఆధార్ కిట్లు అందజేయడం జరిగిందన్నారు.ఆధార్ నమోదు కోసం ప్రణాళికలు రూపొందించుకొని నమోదు వేగవంతం చేయాలన్నారు. టార్గెట్స్ నిర్దేశించుకొని టార్గెట్స్ అధిగమించాలని సూచించారు.గృహ నిర్మాణాల పురోగతి వేగవంతం చేయాలని,లబ్దిదారులకు గృహ నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే వారికి సంబంధిత డబ్బు అందజేయడం జరుగుతుందని అన్నారు. నిర్మాణాలు గ్రౌండింగ్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అది కర్మయోగి అన్నది సర్వే కాదని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు.అది కర్మయోగి నిర్వహణపై ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ముందుగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోని పనుల పురోగతి పరిశీలించాలన్నారు. మండల, శాఖల వారీగా ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి తరువాత యాక్టివిటీ నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు ప్రణాళిక రూపొందించుకొని మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు.పాడేరు, అరకు,రంపచోడవరం నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ, రంపచోడవరం పిఓ కె. సింహాచలం, చింతూరు పిఓ అపూర్వ భారతి, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ హాజరైయ్యారు. కలెక్టరేట్ విసి హాలు నుండి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.లోకేష్, డ్వామా పిడి డాక్టర్.విద్యాసాగర్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, సిపిఓ పి.వి.ఎల్.ప్రసాద్, పంచాయతీ రాజ్, పరిశ్రమల శాఖ, ట్రెజరీ సంబంధిత శాఖల అధికారులు, నియోజకవర్గ నోడల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ, వార్డు,సచివాలయ పరిధిలో

**పది మంది మార్గదర్శకులను గుర్తించాలని**

**ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, జిల్లా అధికారులతో**

**వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష**

**జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 26 :** ప్రతి గ్రామ, వార్డు, సచివాలయ పరిధిలో పది మంది మార్గదర్శకులను గుర్తించాలని జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించా రు. శనివారం ఆయన జిల్లాలోని అన్ని నియోజ కవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ పేదల కుటుంబాలు బాగుపడే విధంగా సరియైన మార్గదర్శిలను గుర్తించాలని, బంగారు కుటుంబాల కోసం కొంత సమయం కేటాయించగలిగి ఆర్థికంగా గాని, విద్యాపరంగా గాని, ఆరోగ్యపరంగా గాని ఆదుకోగలిగిన వారిని గుర్తించాలని అన్నారు. గుర్తించిన మార్గదర్శిలను బంగారు కుటుంబాల లో మేపింగ్ చేయాలన్నారు. మేపింగ్ అయిన తర్వాత మార్గదర్శులను బంగారు కుటుంబా లకు పరిచయం చేయాలన్నారు. సోమావారం నాటికి మార్గదర్శులను గుర్తించి, మంగళవారం నుండి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఆగుస్ట్ 15 నాటికి బంగారు కుటుంబాలకు మార్గదర్శులను అనుసందానం చేయడం పూర్తి కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అంశంపై ఆగస్ట్ 5వ తేదీన దీనిపై సమీక్ష చేస్తారని, అందువలన అధికార యంత్రాంగం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పెద్ద పరిశ్రమలు, మల్టి స్పెషాలిటీ ఆసుపత్రులు, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ఎక్కువమంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగులు, డాక్టర్స్ కూడా మార్గదర్శులుగా ముందుకు వచ్చి పేదలను దత్తత తీసుకోవాలని కలక్టర్ కోరారు.

# కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేత



- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 26.** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేస్తూ, అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కారణంతో ఉద్యోగ విరమణ చేసిన సిహెచ్. ఈశ్వరరావు కుమారుడు సిహెచ్.తేజను జూనియర్ సహాయకులుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 26న జిల్లా పోలీసు

-4లో

# వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జనసేన నాయకులు గొర్లే వీర వెంకట్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 26:** ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లే వీర వెంకట్ సూచించారు. వర్షాకాలంలో కలుషిత నీరు, కలుషిత ఆహారం, అపరిశుభ్ర వాతావరణం వల్ల విష జ్వరాలు, డెంగ్యూ, టైఫాయిడ్, విరేచనాలు, ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా వ్యాధులు ప్రబలకుండా నివారించాలంటే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం అత్యవసరమన్నారు."చిన్నపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తేనే ఈ సీజనల్ వ్యాధులు దరి చేరవు," అని వెంకట్ అన్నారు. ఇంతేకాకుండా, గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు మరియు వైద్య సిబ్బంది తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన వైర్ల దగ్గర చిన్న పిల్లలు చేరకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మనం పెంచే మూగజీవాలను కూడా అప్రమత్తంగా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ పనుల్లో పాల్గొంటున్న రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గొర్లే వీర వెంకట్ హితవు పలికారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏ.ఎన్ఎంలను త్వరగా నియమించండి..



**గుమ్మలక్ష్మీపురం జూలై,26.పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లాలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలలో ఆరోగ్య కార్యకర్త (ఏఎన్ఎం) లను త్వరగా నియమించేలా చర్యలు చేపట్టాలని కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు డిమాండ్ చేశారు.ఈ మేరకు గుమ్మలక్ష్మీపురంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.గత కొన్నేళ్లుగా తాత్కాలిక,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా నియమింపబడి బాధ్యతాయుతమైన విధులను నిర్వహించడమే గాక,గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వీరు అందించిన సేవలు,విద్యార్థుల ఆకస్మిక మరణాలను అదుపు చేయుటకు ఎంతగానో దోహద పడ్డాయని ఆయన పేర్కొన్నారు.కాగా,వేసవి సెలవల అనంతరం వీరిని విధులలోకి తీసుకోకపోవడం మూలంగా నిరుద్యోగులుగా రోడ్డున పడ్డారని,తద్వారా ఆశ్రమ పాఠశాలల్లోనూ,వసతి గృహాలలోను విద్యార్థులకు అందించాల్సిన ఆరోగ్య సేవలు కరువై,అనారోగ్యాలకు,ఆకస్మిక మరణాలకు గురవుతున్నారని,వెరసి వసతి గృహాల్లో బాలికలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో తల్లిదండ్రుల వద్దకే పరుగులు పెట్టవలసి వస్తుందని ఆందోళన వెలిబుచ్చారు.ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ,ఆకస్మిక మరణాలు నివారించుటకు గాను,ఆరోగ్య కార్యకర్తల సేవలు అత్యవసరమన్నారు.వీటన్నింటి దృష్ట్యా తమను విధులలోకి తీసుకోవాలంటూ మన్యం జిల్లా కలెక్టర్ రేట్ వద్ద వారం దినాలుగా'ధర్నాలో' పాల్గొంటూ.తమ గోడు విన్నవిస్తున్న ఆరోగ్య కార్యకర్తలు అందరిని తక్షణమే వి ధుల్లోకి తీసుకొని ఆయా ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలలో నియామకాలు చేపట్టవలసిందిగా కోరారు.ఆ ఈ మేరకు ఆరోగ్య కార్యకర్తలు చేపట్టే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ'సంపూర్ణ మద్దతు' అందించనున్నదని చిన్నారావు తెలిపారు.

# మూడు కుటుంబాలను దత్తత తీసుకున్న పంచాయతీ కార్యదర్శి..




**కురుపాం / సాలూరు, పెన్ పవర్, జూలై 26 :** పంచాయతీ కార్యదర్శి ఆదర్శంగా నిలిచారు. మూడు కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చుటకు దత్తత తీసుకుని "నేను మార్గదర్శి"గా మారుతూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సాలూరు మండలం జిల్లేడువలస గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. శ్రీనివాస్ రావు మూడు బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఈ మేరకు శనివారం సాలూరు నియోజకవర్గం పి4 కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ రావును పి4 ఉత్తమ మార్గదర్శిగా గుర్తించి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

# :స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకు సహకరించాలి

- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో తగిన సూచనలు చేయాలి
- జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 26 :** జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో బిఎల్ఓలకు సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత రాజకీయ పక్షాల ప్రతినిధులను కోరారు. ఒక ఓటరు ఒక నియోజకవర్గంలోనే నమోదై ఉండాలని, వేర్వేరు ప్రాంతాల్లో నమోదై ఉండరాదని అన్నారు. ఎటువంటి డూప్లికేట్ ఓటర్లకు తావివ్వరాదని, ఓటరు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి బదిలీ కాబడినట్లయితే, తన ఓటు హక్కును బదిలీ చేసుకోవాలే తప్పా, కొత్తగా ఆ ప్రాంతంలో ఓటును నమోదు చేసుకోరాదని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఎల్ఓలు జాగ్రత్తలు పాటిస్తారని,రాజకీయ పక్షాలు తమ పరిధిలోని ఓటర్ల నమోదు ప్రక్రియలో డూప్లికేషన్ జరగకుండా తగిన సూచనలు చేయాలని అన్నారు.

శనివారం ఆమె ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా డీఈఓ లేదా ఈఆర్ఓ స్థాయిలో సమావేశాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవిఎం గోదాముల వెలుపల, త్రైమాసికంలో రాజకీయ పక్షాల సమక్షంలో గోదాముల లోపల ఈఆర్ఓ, డీఈఓ తనిఖీ చేస్తున్నట్లు వివరించారు.

పోలింగ్ బూత్‌లో 800 నుంచి 1200 మంది ఓటర్లు ఉండేలా, ఓటరు నివాసం నుంచి 2కి.మీ దూరంలో పోలింగ్ కేంద్రం ఉండేలా హేతుబద్ధీకరణకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ రాబోయే రెండు నెలల్లోపు పోలింగ్ కేంద్రాలను విలీనం చేయడం/ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రాలకు మార్చడం ద్వారా వివరణాత్మక కసరత్తు చేపట్టాల్సి ఉందన్నారు. కావున రాజకీయ పక్షాలు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ఆవశ్యకతను గమనించిన ప్రాంతాలను ఈఆర్ఓలు, జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. అలాగే స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేయడంలో బిఎల్ఓలతో సహకరించాలని అన్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించిన సూచనలు, ఓటర్ల జాబితా నాణ్యత, స్వచ్ఛతను మెరుగుపరచడానికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్ ను నియమించాలని తెలిపారు. సవరణ కాలంలో వారు బిఎల్ఓతో అనుబంధంగా ఉంటారని అన్నారు. రాష్ట్రంలోని గుర్తింపు పొందిన 1/4 రాజకీయ పార్టీల బిఎల్ఏలతో ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, నిర్వహించాల్సిన దిద్దుబాట్లను గుర్తిస్తారని అన్నారు. ఎన్నికల సంఘం బూత్ లెవల్ ఏజెంట్ల ఫోటోగ్రాఫ్, మొబైల్ నంబర్‌ను చేర్చడానికి ఫారమ్ %దీూా%-2 కు కొన్ని సవరణలు చేసిందన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ల భవిష్యత్తు నియామకాలకు ఈ సవరించిన ఫారమ్ తప్పనిసరిగా ఉపయోగించబడుతుందని నిర్ధారించు కోవాలని ఆమె స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఐక్యతపై దేశవ్యాప్త రాజకీయ కుట్ర!!



- ఎస్సీ వర్గీకరణపై డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ ఘాటు వ్యాఖ్యలు

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 26) :** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్తంగా రాజకీయ కుట్ర జరుగుతుందని మాలమహానాడు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ రత్నాకర్ ఆరోపించారు. శనివారం ఆయన నర్సీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ పేరుతో వందమందిలో కేవలం నలుగురికి లబ్ధి జరుగుతా ఉందన్నారు. ఈ రిజర్వేషన్ పేరుతో ఎస్సీ వర్గీకరణ ముసుగులో వాటాల కోసం దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 కులాలు, నిరంతరం కొట్టుకు చచ్చే విధంగా మోడీ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుట్రపన్నారన్నారు. దీనికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని, తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజిక వర్గాన్ని అన్ని రాజకీయ పార్టీలు లక్ష్యంగా చేస్తూ తొక్కేస్తున్నాయని అన్నారు. దళితులందరికీ హోల్సేల్ మేనమామ, ముఖ్యంగా మాల సామాజిక వర్గానికి మేనమామ అయినటువంటి, జగన్మోహన్ రెడ్డి కనీసం ఈ విషయంపై నోరు మెదపకపోవడం, అత్యంత దారుణం, ఎస్సీ వర్గీకరణ పేరుతో రాజ్యాధికారం వైపు కనీసం కన్నెత్తకుండా చూసే విధంగా కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ రాజకీయ పార్టీ, నార్త్ ఇండియాలో రైతులు వ్యవసాయ చట్టాన్ని వెనక్కి తీసుకునేంత వరకు, ఏ విధంగా పోరాటం కొనసాగించారో అదే తరహాలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. శాంతియుత నిరంతర పోరాటం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, కొండ్రు కళ్యాణ్, నెల్లి సూరిబాబు, తనికెళ్ళ నాని, గుడాల శివ తో పాటు స్థానిక యువత కూడా పాల్గొన్నారు.

# పాఠశాలల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం

- తల్లిదండ్రులకు, పిల్లలకు ఇబ్బందులు, డ్రాప్ అవుట్లు పెరిగే అవకాశం
- బీసీవై పార్టీ ఇంచార్జ్ కిల్లో రాజన్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 26:** పాఠశాలలు తెరిచి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాకపోవడం తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోంది. పాఠశాలల చుట్టూ, ఎంఈఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనను అనుభవిస్తున్నారు. బీసీవై పార్టీ జిల్లా ఇన్చార్జ్ కిల్లో రాజన్ తెలిపిన వివరాల ప్రకారం, కొన్ని పాఠశాలల్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఇంకా పూర్తికాలేదు. ముఖ్యంగా జీకే వీధి మండలంలో నెట్‌వర్క్ సదుపాయం లేకపోవడం వల్ల బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేకపోవటం, ఇతర టెక్నికల్ లోపాలు రిజిస్ట్రేషన్‌ను అడ్డుకుంటున్నాయి. పాఠశాల సిబ్బంది రోజూ నానా ఇబ్బందులతో విద్యార్థుల వివరాలు అప్లోడ్ చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.ఈ పరిస్థితులు కొనసాగితే డ్రాప్ అవుట్లు పెరిగే అవకాశముందని, దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కిల్లో రాజన్ డిమాండ్ చేశారు. విద్యాశాఖ, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ అధికారులు వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కారం కనుగొనాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# రీసర్వే మరింత వేగవంతం కావాలి




- సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదు
- పిజిఆర్ఎస్ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్26:** రీసర్వే మరింత వేగవంతం కావాలని, సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులకు స్పష్టం చేశారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, రికార్డుల క్రమబద్ధీకరణ, రీ సర్వే, పిజిఆర్ఎస్ తదితర అంశాలతో సహా కీలక కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు చేపడుతున్న రెవెన్యూ తదితర పనులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, మండల సర్వేయర్లు, సర్వే డీటీలు రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ పార్సెల్ మ్యాప్ (ఎల్పిఎం) సక్రమంగా ఉండాలని, సర్వేలో ప్రభుత్వ భూముల నిర్ధారణపై దృష్టి సారించాలని, సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదని తేల్చిచెప్పారు. అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేసేందుకు గుర్తించాలని అన్నారు.ఏజెన్సీ పరిధిలో ఉన్న సమస్యలపై సమీక్షించారు.రెవెన్యూ సంబంధిత సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాస్థాయిలో సమీక్షలు చేపడుతుందన్నారు. రీసర్వేను సమన్వయంతో వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇళ్ళు లేని వారిని గుర్తించి వారికి ఇళ్ళు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సభలలో పలు సమస్యలు వచ్చాయని, వాటిని పరిగణలోకి తీసుకోవడం జరిగిందని, శతశాతం రీసర్వే జరగాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి 2027 డిసెంబర్ మాసాంతానికి రీసర్వే శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారని వివరించారు. గ్రామ స్థాయిలో పనుల పురోగతికి విఆర్ఓలు కీలకమని, రీసర్వే నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ విషయమై పలువురు తహసీల్దార్లు రీసర్వే నిర్వహణలో తలెత్తిన సమస్యలను వివరించగా, పలు సూచనలు చేస్తూ, దిశా నిర్దేశం చేశారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన వినతుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ పరిష్కారాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ పిటిషన్ లలో తిరస్కరించిన అన్ని పిటిషన్ లనూ ఆడిట్ చేసి, నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని, దరఖాస్తుదారునికి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సర్వే ట్రైనింగ్ అకాడమీ జె డి, ఎస్టిఎ సిహెచ్. వి ఎస్ ఎన్ కుమార్, సెంట్రల్ సర్వే ఆఫీస్ ఆర్డిడి, సిఎస్ఓ కేజియా కుమారి, డిప్యూటీ డైరెక్టర్ డివెల్బిఎల్ కుమార్, ఐఓఎస్, ఎస్టిఎ ఎస్. నాగేశ్వర రావు ఉన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, ట్రైని కలెక్టర్ కె, సాహిత్, జిల్లా రెవిన్యూ అధికారి కె. పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి, ఎస్. లోకేశ్వరరావు అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేత

- 3 పేజి తరువాయి

కార్యాలయంలో అందజే సారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - విధి నిర్వహణలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పోలీసు కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, వారి కుటుంబంలోని వ్యక్తికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేసామన్నారు. నూతనంగా ఉద్యోగం పొందిన సిహెచ్.తేజను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసుశాఖలో నీతి నిజాయితీ, క్రమ శిక్షణతో పని చేయాలని, పోలీసు వ్యవస్థకు మంచి పేరును తీసుకొని రావాలన్నారు. విధుల్లో తక్షణమే జాయిన్ అవ్వాలని, నిర్వర్తించాల్సిన విధుల గురించి సీనియర్స్ ద్వారా తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ఆర్మ్డ్ రిజర్వు విభాగం లో కానిస్టేబులుగా పని చేసిన సిహెచ్. ఈశ్వర రావు అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కారణంగా ప్రభుత్వ అనుమతితో ఉద్యోగ విరమణ చేసి, అనంతరం మరణించారన్నారు. వారి కుటుంబానికి అండగా నిలవాలని, వారి కుటుంబంలో కుమారుడు సిహెచ్.తేజను జూనియర్ సహాయకులుగా నియమిస్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, డిపిఓ సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, జూనియర్ సహాయకులు చాముండేశ్వరి, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీనివాసుడు ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన





**గాజువాక :పెన్ పవర్ 26** శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి స్థిరవారం స్వామివారికి వెండి ఆభరణాలతో అలంకరణ అన్న ప్రసాదం వితరణ

కార్యక్రమం నిర్వహించారు . జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో శ్రావణమాసం మొదటి స్థిర వారం సందర్భంగా స్వామివారికి వెండి ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ, ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాదం వితరణ జరిగినది. పెదగంట్యాడ కొరాడ వాస్తవ్యులు మిత్తన అప్పల రెడ్డి లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో స్వామివారికి వెండి ఆభరణాలు కిరీటం, వామ హస్తం, కటీహస్తము, శంఖు చక్రాలు తిరునామం, పాదుకలు బహూకరించడం జరిగినది అనంతరం అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ అర్చకులు శ్రీనివాస్చార్యులు, ప్రదీప్ చంద్ర, తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పూజలు చేయించమని భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పెంటకోట నాగేశ్వరరావు, పెంటకోట రాజు,పిట్ట ప్రకాశ్ రెడ్డి,గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి,చిన్నమ్మలు, చిట్టమ్మ, బొబ్బిలి స్వాతి, ఎస్ ప్రభావతి, హిమజ, పద్మ, శరగడం సావిత్రమ్మ, రమ, పండురి సత్యవతి, ఉషారాణి, కాంతమ్మ, కే భవాని, జి కుమారి, లీల, రూప దేవి, కే భవాని , గవరలక్ష్మి మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జన్ మాన్ రహదారులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి..



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూలై 26 :**

పీఎం జన్ మాన్ కింద మంజూరైన రహదారి పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ ఇంజనీరింగ్ శాఖల క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన్మాన్ కింద పనులు త్వరితగతను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అన్ని రహదారులు డిసెంబర్ నాటికి పూర్తి కావాలని అన్నారు అవసరమైన ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ కింద అనుసంధానం గల పనులను మంజూరు చేస్తామని చెప్పారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆయన ఆదేశించారు. బహిరంగ మలవిసర్జన ఎక్కడ జరగరాదని, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు పూర్తి కావాలని ఆదేశించారు. జన్ మాన్ క్రింద

మంజూరైన అంగన్వాడీ భవనాలు ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు జల వనరుల శాఖ క్రింద జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేసి ఖరీఫ్, రబీ లకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి ఎస్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కె.వెదురుపల్లి విద్యార్థులకు కంచాలు పంపిణీ చేసిన సీఐ వరప్రసాద్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 26:**విద్యార్థులు చదువులో ప్రగతి సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జీకే వీధి సబ్ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఆకాంక్షించారు. శనివారం ఆయన గూడెం కొత్త వీధి మండలం కె.వెదురుపల్లి గ్రామంలోని గవర్నమెంట్ మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంచాలను పంపిణీ చేసిన సీఐ, వారికి మోటివేషన్ ప్రసంగం చేశారు. "విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్ధారించుకుని దానికి కట్టుబడి కృషి చేస్తే విజయం ఖాయం" అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు. ఆ తరువాత పాఠశాల యాజమాన్యం సీఐ వరప్రసాద్ను ఘనంగా సన్మానించింది. ఆయనకు దుస్సాలువుతో ఘనత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాడేల దార బాబు,కె.

చెల్లయమ్మ,ఎస్.మూర్తి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తుంగ్లాం గ్రామం లో కే జీ ఆర్ జన్మదిన వేడుకలు





**గాజువాక :పెన్ పవర్ 26** జి వి యం సి 69వ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి 55వ జన్మదినం సందర్భంగా 69వ వార్డులో కాపు తుంగ్లాం యం పి పి స్కూల్స్, తుంగ్లాం ప్రాథమిక పాఠశాల, మరియు అంగన్వాడీ స్కూల్లో ఉన్న పిల్లలకు బుక్స్, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేసి పిల్లల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందం గా ఉన్నదని జరుపుకున్న గోవిందరెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో కొయ్య ప్రసాద్ రెడ్డి, కాపు తుంగ్లాం, తుంగ్లాం వివిధ సంఘాల సభ్యులు, కేజీఆర్ సభ్యులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.

# సమస్యల వలయంలో జూనియర్ కళాశాల - ఎస్ఎఫ్ఐ

- సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు.
- జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి.
- గిరిజన సంఘం అల్లూరి జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్.
- భారత విద్యార్థి ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు కార్తీక్ శ్రీను.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 26.**అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతుంది. కనీస సౌకర్యాలులేక కళాశాల విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను, అల్లూరి జిల్లా గిరిజన సంఘం కార్యదర్శి కొర్ర త్రినాథ్ కళాశాలలో సందర్శించారు. కళాశాల సమస్యలపై విద్యార్థిని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు తమ సమస్యలను విద్యార్థి సంఘ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తదనంతరం త్రినాథ్, కార్తీక్ శ్రీనులు మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు జూనియర్ కళాశాలలో ప్రహరీ గోడలు, బాత్రూమ్స్ లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వసతి గృహాలలో, తరగతి గదులలో కనీసం సున్నం కూడ వేయని పరిస్థితి నెలకొందని, డైనింగ్ హాల్, రూమ్స్ లలో సరైన తలుపులు లేవన్నారు. గర్ల్స్, బాయ్స్ హాస్టల్స్ రూమ్ లలో ఫ్యాన్లు, బెడ్ మంచాలు లేవన్నారు. కళాశాలలో భవన నిర్మాణాలు ఆగిపోవడంతో పాటు స్టేజీ, సీసీ రోడ్డు, లైట్స్ సదుపాయాలులేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కళాశాలలో వాచ్ మెన్ ను నియమించాలని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కే పవన్ చంద్, మండల కార్యదర్శిగా వి. భాస్కర్, కో కన్వీనర్ ఎం. మల్లేశ్వరి, కన్వీనర్ ఎం. మమిత, ఎస్ఎఫ్ఐ మండల కమిటీతోపాటు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక





- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా కె పవన్ చంద్, కార్యదర్శిగా వి భాస్కర్ ఎన్నిక.
- మన సమస్యలపై మనమే పోరాడాలి లేకుంటే భవిష్యత్తు ఉండదు.
- విద్యార్థి దశలోనే హక్కులు చట్టాలపై అవగాహన కలిగి పోరాడాలి.
- భారత విద్యార్థి ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను.
- గిరిజన సంఘం అల్లూరి జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 26.**భారత విద్యార్థి ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు శనివారం జూనియర్ కళాశాలలో జరిగాయి. ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను ఆధ్వర్యంలో మండల అధ్యక్షునిగా కే పవన్ చంద్, కార్యదర్శిగా వి భాస్కర్ లతో పాటు కన్వీనర్ కో కన్వీనర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అల్లూరి జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను మాట్లాడుతూ.. విద్యార్థులుగా ఉంటూనే రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు చట్టాల అమలుకై పోరాడాలన్నారు. గిరిజనులుగా మనకు రావలసిన ఉద్యోగాలు జిఓ నెంబర్ 3 రద్దు కావడంతో ఉద్యోగాలు మనకు లేకుండా పోతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని, విద్యార్థుల సమస్యలపై, వారి భవిష్యత్తుకై భారత విద్యార్థి ఫెడరేషన్ తరపున ఉద్యమాలు చేయక తప్పదు అన్నారు. మనకున్న హక్కులు చట్టాలు రిజర్వేషన్ల కోసం పోరాడాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తదనంతరం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్న హక్కులు చట్టాలు కాపాడుకోవడం మన బాధ్యత అని, విద్యార్థి దశలోనే వాటి కొరకు పోరాటం చేయాలన్నారు. మన సమస్యల మీద ఇప్పుడే గొంతు ఎత్తకపోతే రేపటి విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యాగోచరంగా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వం జిఓ నెంబర్ 3 కొరకు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంనైనా జిఓ నెంబర్ 3 పునరుద్ధరణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ కమిటీ కన్వీనర్ ఎం మమిత, కోకన్వీనర్ ఎం మల్లేశ్వరి, సభ్యులు సుబ్బు, బుజ్జి, విష్ణు, జగన్, కైలాష్, సరస్వతి, నితిసా, జ్యోతి, అమిత, శ్రావ్య, సుమిత్ర, ఇంద్రజ, నందిని తో పాటు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర శాశ్వతంగా అభివృద్ధి పథంలో

- పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో
- చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అపూర్వ గౌరవం %-% ఎం.పీ.భరత్
- ఉత్తరాంధ్ర లో అన్ని విధాలుగా మరిన్ని పెట్టుబడులు - ఎం.పీ.భరత్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,జూలై 26:**తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా నాయకుల భాగస్వామ్యంతో ఉత్త రాంధ్ర ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లేం దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చూపిస్తున్న కృషి అభినందనీయమని విశాఖ ఎం.పీ.భరత్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రలోని ప్రజల ఆశయా లు, అవసరాలు బాగా అర్థం చేసుకున్న నాయక త్వం చంద్రబాబుదే. ప్రజలు మెచ్చుకున్న నాయకులైన కింజరాపు రామ్మోహన్ నాయు డు ని కేంద్ర మంత్రిగా, అశోక్ గజపతి రాజు గారికి గౌరవంగా ఇచ్చిన గవర్నర్ బాధ్యతలు దీనికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు.

అలాగే విద్యా, వైద్య, రవాణా రంగాల్లో ముఖ్య పెట్టుబడులు ఉత్తరాంధ్రకు రాబట్టేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కృషి చేస్తున్నారని ఎం.పీ.భరత్ పేర్కొన్నారు. "సీమాంధ్ర, ఉత్తరాం ధ్ర సమాన అభివృద్ధి కోసం గడచిన కొన్ని రోజులుగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయా లు భవిష్యత్తుకు మైలురాళ్లుగా నిలుస్తాయి" అని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయక త్వంలో ఉత్తరాంధ్ర సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు లభిస్తాయని, భవిష్యత్తులో పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో ఉత్తరాంధ్ర శాశ్వతంగా అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుందని ఎంపీ.భరత్ అన్నారు..

# పేదల ఆరోగ్యం అంటే ఇంత నిర్లక్ష్యమా!

- విశాఖ పెద్దాసుపత్రిపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం
- కేజీహెచ్ కార్డియాలజీకి వాసుపల్లి 20,000 విరాళం
- 500 కోట్లతో నాడు జగనన్న కేజీహెచ్ రూపురేఖలు మార్చారు !
- కార్డియాలజీకి 3 కోట్లు కూడా కేటాయించలేరా? బాబు
- పేదల ఆరోగ్యం అంటే ఇంత నిర్లక్ష్యమా!
- తక్షణమే విశాఖ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలి!
- వినూత్న నిరసనలో వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 26 :**కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఉత్తరాంధ్ర పేదల పెద్ద ఆసుపత్రి ( కింగ్ జార్జ్ ఆసుపత్రి ) లో కార్డి యాలజీ విభాగం పూర్తిగా నిర్వీర్యం చేసేసారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్డియాలజీలో గుండె చికిత్సకు అవస రమైన యంత్రాలు తక్షణమే కేటాయించాలని కోరుతూ శనివారం వాసుపల్లి కేజీహెచ్

వినూత్న నిరసన చేపట్టారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పీవీఎన్ మాధవ్ మాస్కుల ధరించివేసి భిక్షాటన చేయించారు. నిధుల్లేక ఏడు నెలలు గా పేదలకు గుండె శస్త్ర చికిత్సలు నిలిచిపో యిన ఉన్నతాధికారులు కళ్ళు మూసుకున్నా రంటే చంద్రబాబు ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మూడు కోట్ల రూపాయల విలువైన యంత్రాలు పాడైపోతే ఇప్పటివరకు కేటాయించ కపోవడం దుర్మార్గమన్నారు. తన సొంత నిధుల తో 20వేల రూపాయలు విరాళం అందిస్తూ, పారిశ్రామికవేత్తల సిఎస్ఆర్ నిధులు, ఎంపీ నిధులు కేజీహెచ్ కార్డియాలజీ విభాగానికి అందించాలని వాసుపల్లి విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సిపి క్రిష్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రామానంద్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్రభరత్ తదితరులతో కలిసి సామాజిక బాధ్యతగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణికి రూ.20వేల చెక్కును అందజేశారు. అనంతరం వాసుపల్లి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్యం అందించే కేజీహెచ్లో యంత్రాల కొరత ఏర్పడిందని. గత ఆరు నెలలుగా కార్డియాలజీ విభాగంలో హార్ట్లంగ్ మిషన్, టెంపరేచర్ కంట్రోలర్ మిషన్ పనిచేయకపోవడంతో ఎంతో మంది పేదలకు ఆయా ఆపరేషన్లు చేయించు కోలేక పేదలు మృత్యువాత పడ్డారన్నారు. అవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పేదోడి ఆరోగ్యంపై కనికరం చూపలేదని, కూటమి ప్రభుత్వం ఆరు నెలలుగా మూడు కోట్ల నిధులు మంజూరు చేయలేకపో యిందన్నారు. కనీసం కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విశాఖలో పేరొందిన సంస్థల నుంచి నిధుల సేకరించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యా. వైద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసాడన డానికి ఇదే నిదర్శనమన్నారు. గత వైఎస్సార్ సీపీ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం కేజీహెచ్ను 500 కోట్లతో అభివృద్ధి బాట పట్టిస్తే..కేవలం రూ.3 కోట్ల నిధులు విడుదల చేయలేక కూటమి ప్రభు త్వం పేదోడి ప్రాణాలు బలిగిందని చెప్పారు. ఇంత జరుగుతున్నా.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు మెదపకపోవడంలో ఆంతర్యమేం టని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టిఐ సెక్రెటరీ దశమంతుల చిన్ని, జిల్లా ఆర్టిఐ అధ్యక్షుడు వడ్డాది దిలీప్, వార్డు అధ్యక్షులు దశమంతుల మాణిక్యాలరావు, పీతల వాసు, ముత్తా బత్తుల రమేష్, రాజారెడ్డి, తోట పద్మావతి, కనకా రెడ్డి, చెన్నా జానకిరామ్, ముజీబ్ ఖాన్, బీసెట్టి ప్రసాద్, బుడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆకుల శ్యామ్, గాలి పార్వతి, కొణతాల కృష్ణవే ణి, తాడి రవితేజ, కోరాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# యుటిఎఫ్ పద్మనాభం మండల శాఖ కార్యవర్గ సమావేశం



**పద్మనాభం, పెన్ పవర్, జూలై 26 :**యుటిఎఫ్ పద్మనాభం మండల శాఖ కార్యవర్గ సమావేశం 24/07/2025 గురువారం నాడు సాయంత్రం పద్మనాభం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగినది.ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి టి ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ

యుటిఎఫ్ పోరాటాలు, సాధించిన విజయాలు, సంఘం ప్రస్థానం గురించి కొనియాడారు. మం డల శాఖ తాత్కాలిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది మండల శాఖ గౌరవ అధ్యక్షులుగాఎం.వి.వి.స్ రెడ్డి, అధ్యక్షులుగా బోని చిన్నారావు , ఆర్. వి. నారాయణ సహాధ్యక్షు లుగా జి.భాస్కరరావు , మహిళా అధ్యక్షురాలిగా జే. కమలాదేవి, ప్రధాన కార్యదర్శిగా జి. సంజయ్ బాబుని , కోశాధి కారిగా ఎ త్రినాథ్ ని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం%u.=%. అంబేద్కర్ గారు మాట్లాడుతూ యుటిఎఫ్ భవిష్యత్తు కార్యాచరణ గురించి మాట్లాడుతూ ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 30% ఐ ఆర్ వెంటనే ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఆర్ . వి నారాయణ మాట్లాడుతూ ఆర్థిక బకాయిలను ప్రభుత్వం సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. బోని చిన్నా రావు మాట్లాడుతూ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచి ప్రభుత్వ పాఠశా లలను బలోపేతం చేయాలని కోరారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ.
- వైసీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 26.**అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సీతమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ.. అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వీలైనంతవరకు ఇంట్లోనే ఉండి, అత్యవసరమైతేనే తప్ప బయటకు వెళ్ళాలని సూచించారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారని పేర్కొన్నారు. వర్షాల వల్ల తడిచిన విద్యుత్ స్తంభాలు, తీగలు జోలికి పోకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్దులు బయటకు రాకుండా చూసుకోవాలన్నారు. రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని, ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు, చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, డ్రైనేజీలు, వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూలై 26 :**

విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ చాంబర్ నుండి జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఫైనాన్స్) వెళ్లి, స్టాండింగ్ కమిటీ ఎన్నిక కొరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు.స్టాండింగ్ కమిటీ ఎన్నిక కొరకు పార్టీ తరపున నామినేషన్ దాఖలు నక్కిల లక్ష్మి (20వార్డు), సాడి పద్మారెడ్డి (24వార్డు), పల్లా అప్పలకొండ (28వార్డు), బిపిన్ కుమార్ జైన్ (31వార్డు), గుండాపు నాగేశ్వరరావు(40వార్డు), కోడిగుడ్ల పూర్ణిమ (41వార్డు), రేయి వెంకట రమణ (51వార్డు) కె.వి.యన్ శశికళ(55వార్డు), మహమ్మద్ ఇమ్రాన్ (66వార్డు), ఉరుకూటి రామచంద్రరావు (చందు) (70వార్డు)

ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు తైనా ల విజయకుమార్ , డిప్యూటీ మేయర్ కటు మూరి సతీష్ , పార్టీ కార్యాలయం పర్యవేక్షులు రవి రెడ్డి , జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు , మాజీ రాష్ట్ర కార్యదర్శి గోలగాని శ్రీనివాస్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరా వు,కార్పొరేటర్లు అక్కరమణి పద్మ - రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, కటారి అనిల్ కుమార్ రాజు, భూపతి రాజు సుజాత , జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్వల సురేష్ , జిల్లా అధికార ప్రతినిధి పళ్ళ దుర్గ , జిల్లా కార్యదర్శి ఉమ్మడి దాస్, వార్డు అధ్యక్షులు కోడిగుడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు అత్యున్నత గౌరవం

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్..

**కురుపాం , పెన్ పవర్, జూలై -26:**ఉత్తరాంధ్రకు గౌరవం, నాయకులకు గుర్తింపు కల్పించడం లో తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, తాజాగా జరిగిన రాజకీయ పరిణామాలు దీన్ని మరింత బలపరచాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ పేర్కొన్నారు.

వెనబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన అశోక్ గజపతి రాజు కి గోవా గవర్నర్ పదవి రావడం ఎంతో గర్వకారణం ఆయన నియతి, నిజాయితీలకు నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు. ఆయనపై గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన కుట్రలు, అవమానాలు ప్రజలే గమనించారు. ఇప్పుడు ఆయనకు వచ్చిన గౌరవం, చంద్రబాబు నైతికతకు నిదర్శనం," అని

అలాగే, కింజరపు రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానాయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన కలిశెట్టి అప్పలనాయుడు ఎంపీగా ప్రోత్సహించడం టీడీపీ నాయకత్వం ఉన్నప్పుడే సాధ్యమని ఆయన గుర్తుచేశారు.

"గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పాలనలో ఉత్తరాంధ్ర నాయకులను అవమానించడమే కాదు, ఇక్కడి పరిశ్రమలను కూడా తరలించి అభివృద్ధిని అడ్డగించారని చంద్రబాబు తిరిగి సీఎం అయ్యాక ఒక్క ఏడాదిలోనే పరిశ్రమల అభివృద్ధికి ఊపొచ్చింది. టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ వంటి ప్రఖ్యాత కంపెనీలు విశాఖలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి," అని విశాఖ ఐటీ సెజ్, భోగాపురం ఎయిర్ పోర్ట్, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి కీలక పథకాల పునరుద్ధరణకు చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజలు ఋణపడి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం ద్వారా ఇక్కడి సాగునీటి అవసరాలను తీర్చే దిశగా ముందుకు వెళ్తున్నాం. ఇది సీఎం గారి ఉత్తరాంధ్ర పై ఉన్న అభిమానానికి నిదర్శనం," అని వీరేష్ తెలిపారు.



## ఉక్కునగరం లో ఘనంగా కార్గిల్ విజయం దినోత్సవాన్ని



**గాజువాక : పెన్ పవర్ ,జూలై 26** విశాఖ ఉక్కునగరం శ్రిష్టి వరల్డ్ స్కూల్ లో కార్గిల్ విజయం దినోత్సవాన్ని దేశభక్తి భావంతో ఘనంగా నిర్వహించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీర సైనికుల త్యాగాలకు గౌరవంగా ఈ కార్యక్రమం నిర్వహించామని , ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు దేశభక్తి అందరినీ ఆకర్షించింది. కార్యక్రమం దేశభక్తి గీతాలతో ప్రారంభమై, విద్యార్థుల నాటికలు, ప్రేరణాత్మక ప్రసంగాలు అందరికీ కార్గిల్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించాయి, దేశానికి సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగించాయి. ఈ సందర్భంగా ఎన్సీసీ క్యాడెట్లు ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేశారు,దేశాన్ని కాపాడేందుకు తమ జీవితాలను అంకితం చేయాలనే సంకల్పంతో ఉన్న విద్యార్థులు కొసమెరుపు . స్కూల్ డైరెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి దినోత్సవాలు విద్యార్థులలో దేశభక్తి, ధైర్యం మరియు కృతజ్ఞత వంటి విలువలను బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మన విద్యార్థులు దేశాన్ని గౌరవిస్తూ చేసిన ప్రదర్శనలు గర్వించదగ్గవి అని అభిప్రాయపడ్డారు. ఈ రోజు, దేశాన్ని రక్షించేందుకు ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలను గుర్తుచేసే సందర్భంగా నిలిచింది. విద్యార్థులలో దేశభక్తి భావాన్ని నాటేందుకు ఇది సరైన సమయం అన్నారు .











## ఓపెన్ స్కూల్ విధానాన్ని వినియోగించుకోవాలి



**కురుపాం , పెన్ పవర్, జూలై- 26:**పాఠశాలలో చదువుకునే అవకాశం లేని బాలబాలికలు మరియు వయోజనలు ఓపెన్ స్కూలు విధానాన్ని వినియోగించుకోవాలని ఎంఈఓ ఎన్ .సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద దూరవిద్య ద్వారా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులను చదువుకునేందుకు ప్రభుత్వ అవకాశం కల్పిస్తున్నందున పాఠశాలకు దూరంగా ఉన్న విద్యార్థులు మరియు వయోజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం కోఆర్డినేటర్ టి .శంకరరావు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి తెలిపారు.శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ కూటమి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందించటం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడానికి సరికొత్త కార్యక్రమానికి శ్రీకరం చుట్టిందని, సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణం లో ప్రారంభించిందని, ఏడాదికాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని నాగమణి తెలిపారు. మండలంలో మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, 16 పంచాయతీలలో ఏర్పాటుచేసిన గ్రామ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, బూత్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు అందరూ ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచటంతో పాటు, భవిష్యత్తులో చేపట్టపోయే కార్యక్రమాలపై కూడా ప్రచారంలో అవగాహన కల్పించాలని, కరపత్రాలు పంచుతూ ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాలని తెలిపారు.

# మహిళా పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి





- "బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ"
- సంక్షేమ పథకాలు, నామినేటెడ్ పదవి లో మహిళకే అగ్రస్థానం
- కల్పించిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కె.కె రాజు

**పెన్ పవర్, జూలై 26.**విశాఖ ఉత్తర నియోజకవర్గం లో వార్డు స్థాయి 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం 45 వ వార్డు వాసుదేవనగర్ కమ్యూ నిటీ హాల్ లో వార్డు అధ్యక్షుడు శ్రీ పైడి రమణ గారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు.కె.కె రాజు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఈ రాష్ట్రంలో అధికారం లో ఉన్న వైసీపీ ప్రభుత్వం హయాం లో ముఖ్యమంత్రిగా ఉన్నవైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలని నమ్మి ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా మహిళలకు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డి.బి. టి) ద్వారా వాళ్ళ ఆర్థిక అభివృద్ధి కి తోడ్పడి మహిళలకు చేయూత అందజేసిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం మహిళలు ఆశను ఆసరాగా తీసుకొని అమలు కాని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు

2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినటువంటి టీడీపీ, బిజెపి, జనసేన పార్టీలు ఉమ్మడి మేనిఫె స్టో లో ఈ రాష్ట్రంలో ఉన్న 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్క ఆడబిడ్డ కు పదిహేను వందలు రూపాయలు.దీపం పథకం ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ..

తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది కి పదిహేను వేలు రూపాయలు రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి వెళ్లాన ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం.

ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగం లేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి.50 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ పథకం...

ఇటువంటి బూటకపు హామీలు ఇచ్చి హామీలు అమలు చేయాలని ప్రజలు అడిగితే అడిగిన వారి నాలిక మందమని చంద్రబాబు అంటే...

హామీలు అమలు కాకపోతే ప్రశ్నిస్తానని అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఎక్కడ కనిపించడం లేదు అని మండి పడ్డారు.అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో వివరించి , కూటమి ప్రభుత్వము అమలకాని హామీలు ఇచ్చిన బాబు షూరిటీ - మోసం గ్యారంటీ పేరుతో ఉన్న కరపత్రాన్ని ఆవిష్కరించారు

ఈ కార్యక్రమంలో 45 వార్డునాయకులు, హరి పట్నాయక్, నేపాల్ శ్రీను, సతీష్ ,నానిబాబు, నరసరావు, ప్రభాకర రావు, దుర్గేష్, చిన్న రావు, సత్యానంద రెడ్డి, రవి శంకర్, ఆది,లక్ష్మీ, సువర్ణ, సన్నీ,నాయుడు,కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విశాఖ ఏజెన్సీ నుండి గంజాయి ఇక్కడ ఇచ్చేదెవరు అక్కడ తీసుకునే దెవరు

- ఎక్కడ దొరికినా విశాఖ ఏజెన్సీకి ముడిపెట్టడం ఎంతవరకు సబబు
- గిరిజనుల మనోభావాలపై దెబ్బ
- మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు



**చింతపల్లి పెన్ పవర్ జూలై 26,:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయి రహిత రాష్ట్రంగా చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నాను. గంజాయి, ఇతర మత్తు పదార్ధాలు ప్రజలు ముఖ్యంగా యువతపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. గంజాయి, ఇతర మత్తు పదార్ధాలు జాడ లేకుండా చూడడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమే ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు అందుకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పూర్తిగా సహకరించాలి. అయితే, గంజాయి, మత్తు పదార్ధాలు తరలిస్తున్న వారిని పట్టుకొంటున్న అధికారులు అక్రమ రవాణా మూలాల్లోకి వెళ్లక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మూలాలు నాశనం అయినప్పుడు మాత్రమే గంజాయి, మత్తు పదార్ధాలను పూర్తిగా అరికట్టడానికి వీలవుతుంది. కీలక అంశంపై అధికారులు దృష్టి పెట్టకపోవడం బాధాకరం. ఈ పరిస్థితిలో గంజాయి, మత్తు పదార్ధాల రహిత రాష్ట్రం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు ఏమేరకు ఫలితాలు ఇస్తాయి అన్న అంశాన్ని లోతుగా ఆలోచించాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేశంలో విశాఖ ఏజెన్సీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎక్కడ గంజాయి దొరికినా అది విశాఖ ఏజెన్సీ నుంచి వస్తోంది అని అంటుంటే బాధ కలుగుతుంది ఇది గిరిజనుల మనోభావాలపై దెబ్బ తీస్తుంది అని ప్రభుత్వం గుర్తించాలి. రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా అది విశాఖ ఏజెన్సీ నుంచి వస్తోంది అని చెబుతున్నారు. రవాణా చేస్తున్నవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి తీసుకుంటున్నారు కానీ పట్టుకున్న వారి నుండి ఎవరి నుండి తెస్తున్నారు ఎవరికి ఇస్తారు ఈ సమాచారం సేకరించి . అరెస్ట్ అయినవారు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు జరిపి గంజాయిని రవాణా చేయడానికి సరుకు ఎవరు ఇస్తున్నారు ఎక్కడ నుంచి వస్తోంది ఎక్కడకి వెళ్తోంది ఎవరు ఆర్డర్ చేశారు అన్న అంశాలపై దర్యాప్తు సంస్థలు, వ్యవస్థలు దృష్టి సారించడం లేదు. గంజాయి పండించడం అంట సులువు కాదు అని అందరికీ తెలుసు. పంట పండిస్తోంది ఎవరు వారికి సహకరిస్తోంది ఎవరు రవాణా చేయడానికి వాడుతున్న వాహనాల యజమానులు ఎవరు పట్టుపడిన వారికి బెయిల్ రాడానికి సహకరిస్తుంది ఎవరు ఇవన్నీ జవాబు లేని ప్రశ్నలుగా ఉన్నాయి. కోట్లు విలువచేసే గంజాయి రవాణా వెనుక ఉన్న వారి పేర్లను అధికారులు ఎందుకు బహిర్గతం చేయడం లేదు రవాణాదారులను అరెస్ట్ చేసి అసలు వ్యక్తులను వదిలేస్తే ఎలా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నవారి వెనుక ఉన్నది ఎవరు ఆ నేపథ్యం వాటిమూలాలు బయట పడనంత కాలం అక్రమ రవాణా జరుగుతూనే ఉంటది రవాణా చేస్తున్నది కూలీలు, పేదవారు అని చెబుతున్నారు అయితే వీరి కోసం ఖర్చు పెడుతున్నది ఎవరు లక్షలు ఖర్చు పెట్టి పోషిస్తున్నదెవరు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో బయట పడటం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. వీటిపై అధికారులు దృష్టి సారించడం అవసరం కేసులు పెట్టి మూలాల జోలికి వెళ్ళకపోవడం ఎంతవరకు సమంజసం రవాణా చేయడానికి వాడుతున్న వాహనాలు మామూలు వాహనాలు కాదు. ప్రత్యేక అరలు, సౌకర్యాలు పెట్టి గంజాయితరలిస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. ఇంత ఖర్చు పెట్టి గంజాయి అక్రమ రవాణా చేయడం అమాయక గిరిజనుల వల్ల సాధ్యం కాదు. గంజాయి ప్యాకింగ్ ఎక్కడ జరుగుతుంది బహిరంగంగా మాత్రం కాదు. ప్యాకింగ్ చేసి అక్రమ రవాణా చేయడానికి ఎవరు సహకరిస్తున్నారు అన్న అంశంపై దృష్టి సారించాలి.

ప్రతిరోజూ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వారిని అరెస్ట్ చేస్తున్నా రవాణా ఆగడం లేదంటే దీని వెనుక ఉన్న వ్యక్తుల యొక్కపేర్లు బైట పెట్టాల్సిందే వారు ఏ రంగంలో ఉన్నవారైనా ఎంతటి వారైనా ఏ వర్గం వారైనా అప్పుడే వారి గుట్టు రట్టు చేయడానికి అక్రమ రవాణా చేస్తున్న వారు అందిస్తున్న సమాచారం ఆధారంగా లోతుగా దర్యాప్తు చేయాలి గిరిజన ప్రాంతంఅన్నా గిరిజనులు అన్నా ప్రకృతి సంపదకు నిలయాలు కష్టపడి అటవీ సంపదను కాపాడుకుంటూ నిజాయితీగాబ్రతడం మాజీవన విధానం విశాఖ ఏజెన్సీపై పడిన గంజాయిముద్ర తొలగిపోవాలని కోరుతున్నాను గంజాయిరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారాలంటే అసలు వ్యక్తులు (సూత్రధారులు )బయట పడాలి. గంజాయి ఆయిల్ పట్టుకుంటున్నారు ఆయిల్ తయారు చేసే మిషన్లు ఎక్కడివి అవి ఎలా వస్తున్నాయి ఇలాంటి విషయాలు ఎందుకు బైటపెట్టటం లేదు అనే అనుమానాలను నివృత్తి చేసి ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత వ్యవస్థలపై ఉందని అన్నారు

# కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి చైర్మన్ దృష్టికి పార్వతీపురం సమస్యలు

- 50 ఏళ్లుగా జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాలేదు
- చెరువులన్నీ కబ్జాకు గురవుతున్నాయి
- తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు
- చెత్త డంపింగ్ యార్డ్ సమస్య వేధిస్తోంది
- ఐదేళ్లుగా ఐటీడీఏ సమావేశాలు లేవు
- ఐటిడిఏ గిరిజన సంక్షేమ నిధులు పక్కదారి పడుతున్నాయి
- గోతుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు
- గిరిజనులకు డోలీల మోతలు తప్పడం లేదు
- కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి చైర్మన్ తో జిల్లా ఓబీసీ చైర్మన్ వంగల దాలినాయుడు



**ఢిల్లీ :( కురుపాం , పార్వతీపురం మన్యం ,పెన్ పవర్ ,జులై -26)**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి చైర్మన్ సొంఠి నాగరాజు దృష్టికి పార్వతీపురం జిల్లాను వేధిస్తున్న సమస్యలను తీసుకువెళ్లినట్లు జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ వంగల దాలి నాయుడు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఐక్య భారతం... సామాజిక న్యాయం... జనగణన హక్కు కోసం జరిగిన భాగీదరి న్యాయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓ బి సి విభాగం చైర్మన్ దృష్టికి పార్వతీపురాన్ని వేధిస్తున్న సమస్యలు తీసుకువెళ్లినట్లు తెలిపారు. గత 50 ఏళ్లుగా జంఝావతి ప్రాజెక్టు సమస్య రైతులను వేధిస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జంఝావతికి రబ్బరు డ్యాం, లిఫ్ట్ ద్వారా ఊపిరి పోశారన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు జంఝావతి ఊసే ఎత్తలేదు అన్నారు. జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాక ప్రజలు వలస బాట పడుతున్నారన్నారు. పార్వతీపురం పట్టణంతోపాటు జిల్లాలోని చెరువులన్నీ దాదాపు కబ్జాకు గురవుతున్నాయి అన్నారు. జిల్లాను ఏనుగులు వేధిస్తున్నాయన్నారు. ఇప్పటివరకు ఏనుగుల భారినపడి 12 మంది చనిపోగా సుమారు 6 కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులు ధ్వంసం అయ్యాయన్నారు. పార్వతీపురం ఐటిడిఏ నిర్వీర్యం అయ్యిందన్నారు. సుమారు ఐదేళ్లుగా ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. గిరిజన సంక్షేమానికి వినియోగించాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయి అన్నారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందని ద్రాక్ష లాగే ఉందన్నారు. జిల్లాలో చేపట్టిన నియామకాలన్నీ దాదాపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. రహదారి సదుపాయము లేక ఇప్పటికీ డోలీలు మోత తప్పడం లేదన్నారు. కొత్త జిల్లా ఏర్పాటు చేసి కార్యాలయాలకు తగువస్తులు కల్పించలేదన్నారు. పరిపాలన విభజించబడలేదన్నారు. ఆయా సమస్యలపై స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని

- వి.ఎం.ఆర్.డి.ఎ.చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 26 :**వెనుక బడిన ఉత్తరాంధ్ర కి చెందిన అశోక్ గజపతి రాజుకి గవర్నర్ రావటం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు సారధ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని, ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేయడంలోనే కాదు, ఇక్కడి నాయ కుల్ని ప్రోత్సహించటంలో కూడా టీడీపీ ముందు ఉంటుంది అనే విషయం మరోసారి స్పష్టమైం దని తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజుకి గవర్నర్ గా పదవి రావ టం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానయాన మంత్రిని చేయటం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపీ గా చేయటం టీడీపీ కే సాధ్యమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర లో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను ధారాదత్తం చేసిన అశోక్ గజపతి రాజు గారిని గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని, నీతి నిజాయితీ లకు చిరునామాగా ఉన్న అశోక్ గజపతి రాజు గారిని అక్రమ కేసులు పెట్టి వేధించటంతో పాటు అనేక రకాలుగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్సీపీ హయాంలో ఉత్తరాంధ్ర ను దోచుకోవటమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదని, ఇక్క డి ప్రజల అభివృద్ధి నీ పట్టించుకోలేదని తెలి పారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృ ద్ధి పథంలో దూసుకుపోతోందని , ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన టి సి ఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖ తరలివస్తున్నా యని పేర్కొన్నారు. విశాఖ లో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్ర కు ఒక్క ఏడాదిలోనే సాధించామని తెలిపారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపుతున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## చేప పిల్లల ఉత్పత్తి, లైవ్ ఫీడ్ యూనిట్లను సందర్శించిన జిల్లా కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 26 :**స్థానిక బీచ్ రోడ్డులోని ఫిషింగ్ హార్బర్ సమీపం లో ఉన్న సీఎంఎఫ్ఆర్ఐ(సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్), సీఐఎఫ్టి(సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ) కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం మధ్యాహ్నం సందర్శించారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలో పని చేసే ఈ రీసెర్చ్ సంస్థలు నిర్వహిం చే కార్యకలాపాలను పరిశీలించారు. పరిశోధన అంశాలు, ప్రయోగాలు, సాంకేతిక పరిజ్ఞానంపై సాగే వినూత్న పరిశోధనల గురించి అక్కడి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల చేపలు, చేప పిల్లల ఉత్పత్తి, లైవ్ ఫీడ్ యూనిట్లను చూశారు.సముద్ర మత్స్య సంపద అభివృద్ధికి సాగుతున్న పరిశోధనలు, సీఎంఎఫ్ ఆర్ఐ కార్యకలాపాల గురించి ప్రిన్సిపల్ సైంటి స్ట్, రీజినల్ సెంటర్ హెడ్ డా. జో కిజాకుదాన్ వివరించారు. అనంతరం కలెక్టర్ సీఐఎఫ్టి (సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ) కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. డా.మధు, డా.శ్రీధర్ సీఐఎఫ్టి ద్వారా తయారు చేసిన వివిధ బోటు వలలు, చేపల ఉత్పత్తుల గురించి వివరించారు. మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు ఉన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ కార్యేషు స్వచ్ఛంద సంస్థ






- అమర వీరులైన 25 మంది వీర సైనికుల తల్లులను, భార్యలను ఘనంగా సత్కారం


**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 26 :**
కార్యేషు స్వచ్ఛంద సంస్థ ఆధ్యర్యంలో కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని శనివారం వెంకోజీపాలెం సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి అతిధులుగా వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, బీజేపీ యువ మహిళా నేత శ్యామల దీపిక పాల్గొన్నా రు. కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా కు చెందిన అమరవీరులైన 25 మంది వీర సైనికుల తల్లులను, భార్యలను ఘనంగా సత్కరించారు. కార్యేషు స్వచ్ఛంద సంస్థ ద్వారా వారికి ఒక్కొక్కరికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజెసారు. అమరులైన సైనికుల సేవలను కొనియాడారు. ఈ సందర్భం గా వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రక్షణ రంగంలో సైనికుల త్యాగం మరువలేనిదని, వారి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. దేశం భద్రత కోసం అహర్నిశలు సైనికులు ఎంతో శ్రమిస్తారని, వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి, మనకు భద్రత కల్పిస్తారన్నారు. వారి సేవల కారణంగా మనమంతా ఇక్కడ ఎంతో ప్రశాంతముగా, ఆనందంగా జీవిస్తున్నామని అన్నారు. కార్యేషు స్వచ్ఛంద సంస్థ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ప్రతీ ఏడాది ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కార్యేషు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇందిరా ప్రియదర్శిని, శిరీష, జయ, కీర్తి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# నాశిరకం మద్యం కుంభకోణం

**టీడీపీ నేత మహమ్మద్ నజీర్ తీవ్ర వ్యాఖ్యలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 26 :**రాష్ట్రంలో గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన లో జరిగిన నాశిరకం మద్యం కుంభకోణంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవా రం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "ఇది కేవలం ఆర్థిక కుంభకోణం మాత్రమే కాదు, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించిన అత్యంత ఘోరమైన ఘటన" అన్నారు.నజీర్ మాట్లాడు తూ, "ఈ కుంభకోణంలో వచ్చిన కమిషన్లు హవాలా రూపంలో పంపిణీ చేయడం, నాశిరకం మద్యం విక్రయాలు వల్ల చాలామంది చనిపోవడం లక్షల్లో కిడ్నీ, లివర్ సంబంధిత ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు అనేక ఘటన లు ఉన్నాయి,ఇప్పటికే 300 పేజీలు ఛార్జ్‌షీట్లు దాఖలయ్యాయి" అని తెలిపారు.ఇటీవల వైసీపీ నేతలు ఇస్తున్న వివరణలు పూర్తి అవాస్తవమ ని, అమర్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రాహి త్యంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. "ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినవారికి శిక్ష తప్పదని, ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలతో విచారణ కూడా జరుగుతున్నదని కేవలం ఆర్థిక నేరాలు సెక్షనులే కాకుండా దీనిని న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి వీరి మీద 302 సెక్షన్లు కూడా ఈ యొక్క చార్జ్ షీట్ పొందుపరచాలని నజీర్ పేర్కొన్నారు.

అంతేగాక, నిందితుల్లో చాలామందికి దుబాయ్ కి చెందిన గోల్డెన్ వీసలు ఉన్నాయని ప్రచార ము ఉంది, వీరకి ఏ నిబంధనలు పాటించారని వీరికి గోల్డెన్ వీసాలు ఎలా వచ్చాయి, ఈ సోమ్ము వాస్తవంగా ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు చెప్పాలి" అని డిమాండ్ చేశారు.



## వర్షం వలన అనారోగ్యానికి గురి కాకండి

హాస్పటల్ కమిటీ మెంబర్ సూచన



**చింతపల్లి పెన్ పవర్ జూలై 26:-** చింతపల్లి మండల గ్రామ ప్రజలకుఅందరూ ఆరోగ్యంగా ఉండాలని అదే మా ఉద్దేశం విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏ చిన్న అనారోగ్యానికి గురైన ఆసుపత్రిని సంప్రదించాలి చింతపల్లి హాస్పటల్ కమిటీ సభ్యులు కావడం ఈశ్వరరావు వైద్యులు చేత సూచనలు సలహాలు తీసుకొని మీరు ఆరోగ్యంగా ఉండాలన్నదే మా ఉద్దేశం కాచిన నీళ్లు మాత్రమే తాగాలి. బాగా ఉడికించిన వంటకాలనీ తినాలి మరి ముఖ్యంగా పిల్లలపట్ల జాగ్రత్తలు తీసుకోండి అలాగే వృద్ధుల పట్ల జాగ్రత్త తీసుకోవాలి. మీకు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన చింతపల్లి ఆసుపత్రిని సంప్రదించాలి. అలాగే మీ గ్రామంలో ఉన్నటువంటి ఆశ వర్కని మీకు అందుబాటులో ఉన్న సబ్ సెంటర్ ని సంప్రదించవలసిందిగా కోరుచున్నాం. ఎన్ని ఏమైనా ఏ చిన్నపాటి అనారోగ్యానికి గురైన ఖచ్చితంగా వైద్యుల సలహాలు చూసిన వాళ్ళు తీసుకొని మీరు ఆరోగ్యంగా ఉండాలన్నది మా ఉద్దేశం ఏ సమస్య వచ్చినా ఆసుపత్రి కమిటీ మెంబర్ 8309679463 మమ్మల్ని సంప్రదించవలసిందిగా కోరుచున్నాము

# సైబర్ నేరాలపై పోలీసుశాఖ అవగాహన కార్యక్రమం

- మహిళలపై అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలి.
- ముంచంగిపుట్టు ఎఎస్ఐ లక్షణరావు, పోలీసు సిబ్బంది.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 26.**సైబర్ నేరాలపై అప్రమత్తం చేస్తూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ఎస్సై ఆదేశాలతో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ లక్ష్మణరావు మాట్లాడుతూ.. మహిళల పట్ల జరుగుతున్న నేరాలపై, సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ప్రతి ఒక్కరు భవిష్యత్తుపై ప్రణాళిక కలిగి ముందుకెళ్ళాలన్నారు. భవిష్యత్తులో ఏమీ కావాలనుకున్నారో ఇప్పుడే అవి నిర్ణయించాలని, ఆ దిశగా ప్రయాణం చేయాలని సూచించారు. పెద్దలపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండి చెడు మార్గమును విసర్జించి యువత బాధ్యతయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు రైల్వేస్టేషన్ పరిశీలించిన గుంటూరు డి ఆర్ ఎమ్ సుధేష్ణ సేన్

## అమృత్ స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల జాప్యం పట్ల ఆగ్రహం

## ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయిన వైనం










**గిద్దలూరు పెన్ పవర్ జులై 26**

అమృత్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను శనివారం గుంటూరు డి ఆర్ ఎమ్ సుధేష్ణ సేన్ పరిశీలించారు. ఆమె ప్రత్యేక రైలు లో గిద్దలూరు చేరుకొని రైల్వేస్టేషన్ లో జరుగుతున్న అభివృది పనులను పరిశీలించారు. ఈ రైల్వేస్టేషన్ లో 2024 ఫిబ్రవరి 26న భారత ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభించారు. అందుకు రు 11 కోట్లరూపాయల నిధులు కూడా మంజూరు అయ్యాయి. కానీ రైల్వేస్టేషన్ లో అబివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. స్టేషన్ లో ప్లాట్ ఫారం పై షెడ్ల నిర్మాణం, గ్రానెట్ బండ పరుపు, స్టేషన్లో ప్లాట్ ఫారం లు మారే వంతెనకు లిఫ్ట్ లు నిర్మాణం పనులు కొంత మేర జరిగాయి . కానీ పనులు జాప్యం జరుగుతుండటం పట్ల డి ఆర్ ఎమ్ సుధేష్ణ సేన్ అసంతృప్తి వ్యక్తంచేశారు. అమృత్ స్టేషన్ అబివృద్ధి పనులు ఎందుకు జాప్యం జరుగుతున్నాయని డి ఆర్ ఎమ్ ఆరాతీశారు వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు చెప్పట్టి పనులు వేగవంతంగా పూర్తిస్థాయిలో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డి ఆర్ ఎమ్ రైల్వేస్టేషన్ ను కలియతిరిగి పరిశీలించారు. స్టేషన్లో ఆగిపోయిన గ్రానెట్ బండ పరుపు ను పరిశీలించారు. కాకుండా స్టేషన్ ముందు ప్రహరీ నిర్మాణం చేయక పోవటం, రైల్వేస్టేషన్ సుందరీకరణ పూర్తి కాకపోవడం ను ఆమె పరిశీలించారు. అభివృద్ధి పనులు వేగవంతం పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు డి ఆర్ ఎమ్ డబ్లింగ్ పనుల్లో భాగంగా నలమల్ల కీకారణ్యం లో బోగధ వద్ద నిర్మించనున్న రెండవ సొరంగ మార్గానికి ఆమె భూమి పూజ చేశారు. డి ఆర్ ఎమ్ వెంట పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో రెడ్ డే కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం రెడ్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలకు రంగుల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం కోసం ఎరుపుతో తయారు చేయబడిన వివిధ వస్తువులను ఆకర్షనీయంగా తయారుచేసి చూపించారు. విద్యార్థులు వివిధ రకాల ఎరుపు రంగు వస్తువులను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా.. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఎరుపు చరిత్ర పూర్వ కళలలో ఉపయోగించిన మొదటి రంగులలో ఒకటని ఎరుపు విజయానికి త్యాగానికి గుర్తని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ , తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా బి సురేష్ బాబు



**కందుకూరు పెన్ పవర్, జూలై 26:**

కందుకూరు నియోజకవర్గ సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిగా పి బాలకోటయ్య కార్యవర్గ సభ్యులుగా కే మురళీకృష్ణ, వై ఆనందమోహన్, ఎన్ రామారావు, సిహెచ్ దుర్గాప్రసాద్, ఎం నరసయ్య, ఓలేటి కల్పన, డి ఆదినారాయణ ఆహ్వానితులుగా మెండా శైలజ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారని సురేష్ బాబు తెలిపారు. ఆగస్టు మూడు నాలుగు ఐదు తేదీల్లో నెల్లూరులో జరగనున్న జిల్లా మహాసభలకు కందుకూరు నియోజకవర్గం నుండి 11 మంది డెలిగేట్ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఏరియా వైద్యశాలకు ఇనుప బార్ టేబుల్ అందజేత

**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

బడుగు చిన నరసింహ సతీమణి ఆదిశేషమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ లో రోగులు సేద తీరేందుకు ఇనుప బారు టేబుల్ బహూకరించారు. అంతేకాకుండా రోగులకు పండ్లు కుటుంబ సభ్యులు అందజేశారు. ఇందులో భాగంగా బడుగు చిన నరసింహ మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ ఏమన్నా సహాయ సహకారాలు కావాలంటే మాకు తోచిన విధంగా సహాయం చేస్తామని హాస్పటల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



## కందుకూరులో కార్గిల్ విజయ్ దివాస్





**కందుకూరు పెన్ పవర్, జూలై 26:**

మేరా యువ భరత్ నెల్లూరు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కందుకూరులోని వివేక జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ,కళాశాల డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు బి.నరేంద్రబాబు, ఐఐటీ క్యాంపస్ ఇంచార్జి షాహుల్ హమీద్ ,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న రవ్వా శ్రీనివాసులు, సభ్యులు సి.హెచ్.వెంకట నాగ సాయి పూర్ణ తేజ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ. మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ 1999లో పాకిస్తాన్తో జరిగిన కార్గిల్ యుద్ధ విజయం గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని దేశ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, యువత ప్రతి ఒక్కరూ ఒక సైనికుడి లాగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం గురించి బాల భాస్కర రావు, నరేంద్రబాబు, రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం కార్గిల్ విజయ్ దినోత్సవం గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## చినమనగుండంలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం





**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 26**

కొనకనమిట్ల మండలం చినమనగుండం గ్రామంలో శనివారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం గెలిచిన మొదటి సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని అభివృద్ధిని మాటల్లో మాత్రమే చూపించి ప్రజలను మోసగించిందని విమర్శలు గుప్పించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు ప్రజలను భయపెట్టి పాలన సాగించిందని జగన్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదని అన్నారు. ఎంపి మాగుంట మాట్లాడుతూప్రభుత్వ సేవలు గ్రామస్థాయికి చేరేలా ప్రతి సమస్యకు పరిష్కారం కలిగేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని త్వరలోనే మార్కాపురం జిల్లా చేస్తామని,అలాగే వెలుగొండ ప్రాజెక్టు 2026 చివరి నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లు, పైపు లైన్లు కావాలని ఎంపీ మాగుంట దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మాగుంట త్వరలోనే పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాబురావు,గ్రామ నాయకులు చెన్నకేశవులు,రాహుల్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ మహిళలను అక్రమంగా అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గం

### బుర్రా మధుసూదన్ యాదవ్

**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం కి చెందిన ముగ్గురు ఎస్టి మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు. ఎస్టి మహిళలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలి అన్నారు. పరిశ్రమలకు కూటమి ప్రభుత్వానికి భూములు అవసరమైతే రైతులను ఒప్పించి వాళ్లు ఇస్తే తీసుకోవాలి కానీ ఇలా అరెస్టులు చేసి భయపెట్టి అర్ధరాత్రి పోలీసులను పంపించి చేయించడం తగదు. కరేడు రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలు తారాస్థాయికి చేరుతున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు కాజేయాలని చూస్తుంది. అరెస్టు చేసిన మహిళలను వెంటనే విడుదల చేయాలని వాళ్ల మీద కేసులు ఏం లేకుండా చేయాలని ఈ అరెస్టును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.



## ప్రీస్కూల్ పిల్లలకు ప్రాథమిక విద్య బోధించుటలో అవగాహన కల్పించిన అంగన్వాడి సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి

**పామూరు, పెన్ పవర్, జూలై26**

పామూరు మండలంలోని దొడ్డ వెంకటపల్లి (డి.వి. పల్లి) అంగన్వాడీ కేంద్రము నందు జరిగే "ఈ సి సి ఈ డే" కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం .వి .ఎస్ పార్వతి పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ప్రీస్కూలు పిల్లలకు ప్రాథమిక విద్య ఎలా బోధించాలో అవగాహన కల్పించారు. తదుపరి పిల్లల చేత ఆటలు, పాటలు ,కథలు ,రైమ్స్, ప్రదర్శింపజేసిరి. తల్లుల నుద్దేశించి పార్వతి మాట్లాడుతూ పిల్లల ప్రారంభ దశలో వారి అభివృద్ధికి అవసరమైన సంరక్షణ మరియు విద్య గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే ఈరోజుప్రాముఖ్యతని , గ్రామంలోని మూడు నుండి ఆరు సంవత్సరముల వయస్సు గల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపాలని ,ఇక్కడ ప్రీస్కూల్ విద్యతోపాటు పోషకాహారము మరియు ఆరోగ్య సంరక్షణ అందిస్తారని , ప్రైవేట్ స్కూళ్లకు కు పంపకుండా ఉండాలని కోరారు. తదుపరి తల్లులు ,పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించిరి. గర్భవతులు, బాలింతలు ,పిల్లలు కు ఎఫ్ఆర్ఎస్ ద్వారా మాత్రమే టి హెచ్ ఆర్ పంపిణీ జరుగుతుందని అందువలన మీరందరూ ఆధార్,ఈ కేవైసీ చేయించుకోవాలని, బాలికలందరిని చదివించాలని, బాల్యవివాహాలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచ్ సిహెచ్. రత్తమ్మ , ఉపాధ్యాయురాలు నారాయణమ్మ, కార్యకర్తలు ఫణి కుమారి, రజియా బేగం, సహాయకురాలు మల్లేశ్వరి, గ్రామంలోని తల్లులు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# బెల్లంకొండ హైస్కూల్లో విద్యార్థులకు తప్పని తిప్పలు

**గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో భారీగా వరద నీరు**

**తరగతి గదిలోకి వెళ్ళటకు విద్యార్థులకు తిప్పలు**

**అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చర్యలు శూన్యం**





**బెల్లంకొండ జులై 26 పెన్ పవర్**

బెల్లంకొండ మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లింది విస్తారంగా వర్షాలు కురవడంతో బెల్లంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గ్రౌండ్లో వరద నీరు చేరి విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్ళడానికి తీవ్ర గా శ్రమించాల్సివస్తుంది ఆడుకోవటానికి గ్రౌండ్లో వరద నీరు ఉండడంతో విద్యార్థులు తరగతి గదులుకే పరిమితమయ్యారు బయటికి వస్తే లోపలికి వెళ్లలేము లోపలికి వెళ్తే బయటకు రాలేము అంటూ విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు విద్యార్థులు అనారోగ్యానికి కూడా గురవటం ఆపై విద్యార్థులు స్కూల్ కి సెలవు పెట్టడం జరగడం మామూలు అయిపోయింది కానీ అధికారులు మాత్రం ఆ వర్షపు నీరు పోయే మార్గాన్ని ఇప్పటికీ చూపకపోవడం పట్టీ పట్టనట్టు వ్యవహరించడం తల్లిదండ్రులు ఆగ్రహానికి లోనవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# త్వరలోనే శివాలయం గుడి పునఃనిర్మాణ పనులు ప్రారంభం

**కమిటీ సభ్యులతో కలిసి గుడిని పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 26**

బాపట్ల పట్టణంలో పునఃనిర్మాణం అవుతున్న శివాలయాన్ని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతు అతి త్వరలోనే ప్రభుత్వం మరియు దాతల సహకారం తో నిర్మాణ పనులు చేపడతామని తెలియచేసారు మళ్ళీ నిర్మాణ పనులు తిరిగి మొదలు పెట్టి త్వరితిగతిన నిర్మాణం పూర్తి అయ్యేలే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాము అని అన్నారు. అదే విధంగా ఆసక్తి గల భక్తులు తోచినంత విరాళం అందచేసి పునః నిర్మాణం పనులలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కళ్ళం హరినాథ్ రెడ్డి, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య అనేది హక్కా వ్యాపారమా. లేక బందిపోట్ల దోపిడీనా....

**కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ – ఫీజులు, బుక్స్ పేరుతో తల్లిదండ్రులపై భారాల మోత..**

**ఫీజుల పేరుతో లక్షలు – ధరలు చూపకుండా ఒత్తిడి:**

**జిల్లా విద్యా శాఖ నిశ్శబ్దం – సీరియస్ విచారణ అవసరం:**

**తల్లి తండ్రుల ఆవేదన.....**




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో అన్ని వ్యాపారమే, నరసరావుపేట లోని కొన్ని కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ స్కూల్స్ పేరున్న విద్యాప్రతిష్ఠల వెనుక, వేలల్లో ఫీజులు, వందలలో పుస్తకాల వ్యాపారంతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఫీజుల పేరుతో లక్షలు – ధరలు చూపకుండా ఒత్తిడిచేస్తున్నారని కొందరు తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, టర్మ్ ఫీజు, లాబ్ ఫీజు, యూనిఫారమ్, ట్రాన్స్‌పోర్ట్, డెవలప్‌మెంట్ ఛార్జెస్ వంటి విభిన్న పేర్లతో ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ 40,వేల నుంచి రూ 1,20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రుల సమాఖ్య ఆరోపిస్తున్నారు. పుస్తకాల మాఫియా – ఒక్క బుక్ సెట్స్ రూ.3500 – రూ.6000 వరకు వాసులు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తదుపరి సమస్య పాఠ్య పుస్తకాలపై. స్కూల్ వాళ్లు సెలెక్ట్ చేసిన ప్రైవేట్ పబ్లిషర్స్ పుస్తకాలే తప్పనిసరి చేస్తూ, వాటిని ఒకే ఒక బుక్ స్టోర్ ద్వారా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో లభించే సాధారణ పుస్తకాలు వాడకుండా, ప్రత్యేక ప్రింటెడ్ వర్క్‌బుక్స్, యాక్టివిటీ బుక్స్ పేరుతో అధిక ధరలకు అమ్ముతున్నారు. మా పిల్లల చదువు కోసం మేము ఎంతైనా కష్టపడతాం. కానీ స్కూల్ వసూలు చేసే ఫీజులు, బుక్స్ ఖర్చులు మన స్థితికి మించిపోయాయి. గవర్నమెంట్ ఏం చేస్తోంది? అని స్థానిక తల్లి తండ్రులు ప్రశ్నించారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ విద్యను కమర్షియల్ చేసాయి. పిల్లల భవిష్యత్తు పేరిట కోట్లలో టర్నోవర్ చేస్తున్నారు. ఇది భయంకర పరిస్థితి. దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలి అని విద్య సంఘాలు డిమేండ్ చేస్తున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుల ప్రకారం (డిఈఓ) కార్యాలయానికి పలు ఫిర్యాదులు అందినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫీజుల నియంత్రణ, బుక్స్ ధరల నియంత్రణకు జిల్లా స్థాయిలో కమిటీ వేయాలని తల్లి తండ్రులు మరియు విద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులపై ప్రభావం – చదువు కన్నా చెల్లింపుల టెన్షన్ ఎక్కువ: ఫీజులు, బుక్స్, యూనిఫారమ్, రికర్నింగ్ ఛార్జ్‌లతో తల్లిదండ్రులు అప్పులు చేస్తూ పిల్లలను స్కూల్‌కు పంపుతున్నారు. విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందుతున్నారు. నరసరావుపేట ప్రాంతంలోని కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ తల్లిదండ్రుల ఆశయాలను క్యాష్ చేస్తూ విద్యను వ్యాపార సాధనంగా మార్చాయి. ప్రభుత్వం, విద్యా శాఖ, ప్రజా ప్రతినిధులు చలించకపోతే, ఇది సామాజిక అసమానతల తలుపులు తెరుస్తుంది. విద్య సౌలభ్యం కావాలి గానీ, సామాన్యుడి ఊపిరి పీల్చే భారం కాకూడదు. విద్యను అమ్మకూడదు... విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని తక్షణమే అధికారులు స్పందించి తాగు విచారణ జరిపి తల్లిదండ్రులు భారాన్ని తగ్గించాలని వేడుకుంటున్నారు. ఉన్నత అధికారులు ఈ విషయంపై వీలైనంత త్వరగా విచారణ జరిపి తల్లితండ్రులకు పిల్లల భవిష్యత్తుకు తగిన న్యాయం చేయవలసిందిగా కొందరు తల్లితండ్రులు కోరుకుంటున్నారు.




# సర్వం ఇన్చార్జిల పర్వం

**బెల్లంకొండ మండల వ్యాప్తంగా వివిధ సచివాలయంలో ఇన్చార్జులు**

**పూర్తిస్థాయి సేవలు అందించలేకపోతున్నారు వైనం**

**పని భారంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న సచివాలయ కార్యదర్శులు**

**బెల్లంకొండ జులై 26 పెన్ పవర్**

బెల్లంకొండ మండల వ్యాప్తంగా న్యూ చిట్యాల . వన్నాయపాలెం . చంద్రాజుపాలెం . మాచే పాలెం వివిధ సచివాలయాల్లో ఇన్చార్జిలతో కాలం గడుపుతున్న వైనం వర్షాకాలం మొదలవడంతో రైతులు వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు రావడం అక్కడ సంబంధించిన సెక్రటరీలు లేకపోవడం వారు వెనుతిరిగి వెళ్ళటం మామూలు అయిపోయింది సెక్రటరీలకు ఇన్చార్జిల భారం ఎక్కువ అవటం వివిధ రకాల పౌరసేవలు సచివాలయాల ద్వారా అందిం చాలని ప్రభుత్వం నిర్ణయించినా ఇప్పటికి అందులో పూర్తిస్థాయి సెక్రటరీలు కూడా అందుబాటులోకి రాలేదు. రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ శా ఖలు, మునిసిపల్, విద్యుత్, వైద్యం వంటి కిందిస్థాయి అధికారులకు సెక్రటరీలు పర్యవేక్షణ జరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ సెక్రటరీలు ఏ సచివాలయానికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి.ఉదయం 6 గంటలకే వారికి కేటాయించిన గ్రామాల్లోకి వెళ్లి పారిశుధ్య పనులు పర్యవేక్షించడం తిరిగి ఇన్చార్జిగా నియమించిన గ్రామానికి వెళ్లి అక్కడ కూడా గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులు పరిశీలించటం 10 గంటలకు సచివాలయాలకు వెళ్ళవలసి వస్తుంది పని భారం ఎక్కువ అవటం వివిధ సెక్రటరీలు అనారోగ్యానికి గురవటం వారు కూడా సెలవు పై వెళ్ళిపోవడం జరుగుతుంది బెల్లంకొండ మండలం నుండి వివిధ మండలాలకు బదిలీలపై వెళ్ళినప్పటికీ ఈ మండలానికి ఇప్పటివరకు ఉన్నతాధికారులు గ్రామ సచివాలయం సిబ్బందిని నియమించకపోవడం మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఇప్పటివరకు మండలంలోని అన్ని సచివాలయాల్లో అరా కోర సిబ్బందితోనే రైతులకు అర్జీ దారులకు సేవలందిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్లంకొండ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ సచివాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి మండలంలోని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సంపన్నులు మానవతా ధృక్పథంతో పీ-4లో భాగస్వాములు కావాలి

**పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న**

**ముఖ్యమంత్రి ఆశయానికి సహకరించాలి**

**గత పాలకుల విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని**

**చంద్రబాబు ఏడాదిలో గాడిలో పెట్టారు**

**త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు**

**మంజూరు చేస్తుంది : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 26**

చిలకలూరిపేట: ముఖ్యమంత్రి మానసపుత్రిక పీ–4 పథకం... పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న ధృడ చిత్తంతోనే ఆయన మార్గదర్శుల సేవల్ని కోరుతున్నారని, సంపన్నులు మానవతా ధృక్పథంతో పేదలసేవలో భాగస్వాములు కావాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 25, 26, 27, 28,29 వార్డుల్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. ప్రాధాన్యత క్రమంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత పాలకుల విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏడాదిలో గాడిలోపెట్టారు... భవిష్యత్ లో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తారు. గత పాలకుల విధ్వంసంతో కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఏడాదిలో చంద్రబాబు గట్టెక్కించారని, ఇంకా అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించే దిశగా పాలన సాగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయనుందన్న ప్రత్తిపాటి.. భర్తల్ని పోగొట్టుకున్న ప్రతి వితంతువుకి పింఛన్ అందుతుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ప్రారంభమయ్యే ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. యువతకు ఉపాధే లక్ష్యంగా పలుకంపెనీలతో ఒప్పందాలు.. పెట్టుబడులు సాధన దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు నెలవారీ భృతి అందించనుందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ యువతకు ఇప్పటికే ప్రభుత్వం ఉచిత శిక్షణను అందిస్తోందన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి.. అక్కడే అధికారులతో మాట్లాడి.. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, రోగాలు ప్రబలకుండా వార్డుల్లో క్రమం తప్పకుండా శానిటైజేషన్ చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పిల్లి కోటి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, , పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లకు జిఎంసి ఆహ్వానం...

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈ సీజన్ లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో వార్డ్ లవారీగా కార్యాచరణ సిద్దం చేసుకొని చర్యలు తీసుకుంటున్నామని, స్వచ్ఛ గుంటూరు - క్లీన్ గుంటూరు కాన్సెప్ట్ లో మిషన్ గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్ధులు, వివిధ సంస్థల నుండి డిజైన్లను ఆహ్వానిస్తున్నామని, బెస్ట్ డిజైన్ గా ఎంపికైన డిజైనర్ కు నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్ తో కూడిన లోగో కోసం ప్రజలు, విద్యార్ధులు, స్టేక్ హోల్డర్స్ నుండి డిజైన్ లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన వారు తాము రూపొందించిన లోగో డిజైన్ ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 15వ తేదీలోపు జిఎంసి వాట్సాప్ నం. 9849908391 కు లేదా జిఎంసి మెయిల్ ఐడికి పంపవచ్చని తెలిపారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన, విన్నకోట సురేష్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 26**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూరి గుడిసెను కోల్పోయిన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు, జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక, వస్తు రూపంలో సహాయం అందజేశారు. ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన విన్నకోట సురేష్, బాధితులకు రూ. 16,000 నగదుతో పాటు, మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా కోటయ్య, ఉర్లమ్మ, దంపతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన నాయకులు తిరుమలశెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వారి కార్యాలయం పునఃనిర్మాణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమర్థవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు సరికొత్త మౌలిక వసతులతో కూడిన కార్యాలయం నిర్మాణం అవసరమైందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పారదర్శకంగా సేవలందించడమే ఈ కార్యాలయ పునఃనిర్మాణ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యాలయం నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన న్యాయవాదుల సదస్సు....

## వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట లో న్యాయవాదుల సదస్సు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు హాజరై, న్యాయవాదులతో సన్నిహితంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు విడుదల రజినీ, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల భార్గవ్ సుధీర్ రెడ్డి, లీగల్ సెల్ నాయకురాలు మాధవి, మరియు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన లీగల్ సెల్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాదులు పాల్గొని సభను విజయవంతం చేశారు. అనంతరం పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద, నాయకుల మీద కేసులు ఏ విధంగా పెట్టాలో, ఏ ఏ సెక్షన్లు బనాయించాలో, రిమాండ్ రిపోర్టు ఎలా తయారు చేయాలో కూడా తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ నుంచి పోలీసులకు సమాచారం ఇస్తున్నారని, ఈ రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే పలనాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అత్యధికంగా రాజకీయపరమైన కేసులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో లీగల్ సెల్ అవసరం ఎంతో ఉందని, వారు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై ఎక్కడైనా కేసులు బనాయించిన వెంటనే సత్వరమే స్పందించి న్యాయ సహాయం అందిస్తున్నారని, అవసరమైతే పోలీస్ స్టేషనులకు సైతం వెళుతున్నారని, రాష్ట్రస్థాయిలో మనోహర్ రెడ్డి, జిల్లా స్థాయిలో మాధవి ఎంతో చక్కగా పనిచేస్తున్నారని, కేసులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు న్యాయ సహాయం అందిస్తున్నారని, ప్రస్తుత రాజకీయాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి న్యాయవాదుల అవసరం ఎంతో ఉందని, వారి సేవలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉపయోగించుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని చెబుతూ, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉచితంగా సేవలందిస్తూ తమ విలువైన కాలాన్ని వెచ్చిస్తున్న న్యాయవాదులను గుర్తుపెట్టుకుని, భవిష్యత్తులో వారికి పార్టీ లోను మరియు ప్రభుత్వం లోను సముచితమైన గౌరవ స్థానాన్ని కల్పిస్తామని చెప్పారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజాసేవా అంశాలపై న్యాయవాదుల పాత్ర, న్యాయ రంగ అభివృద్ధి మీద గౌరవనీయులంతా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి న్యాయవాదుల భాగస్వామ్యం ముఖ్యమని, వారి సేవలు అపారమని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి తో సంప్రదించి పల్నాడు జిల్లా లీగల్ టీం సభ్యులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమైనంత త్వరలో సమావేశం ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలుకు అన్ని వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 26:**

మంత్రి కొల్లు రవీంద్రకు 45వ డివిజన్ ప్రజలు ప్రజా దర్బార్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ జైలు కు డ్రైనేజీ లేని కారణంగా చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున సబ్ జైలుకు డ్రైనేజీ ను వెంటనే వేయించాలని స్థానిక ప్రజలు కోరినందున సబ్ జైలు నుండి మురుగుపోయేందుకు డ్రైనేజీ కోసం సబ్ జైల్ సూపరిండెంట్, పి. రమేష్ పర్యవేక్షణలో సబ్ జైలు వద్దకు శనివారం వెళ్లి పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ లు డ్రైనేజీకి ఎస్టిమేషన్లు వేయించుటకు గాను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.. సబ్ జైలుకు డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా 45వ డివిజన్ లోని చుట్టు ప్రక్కల ప్రజలు ప్రతినిత్యం వాడే మురుగునీరు సబ్ జైలు నుండి బయటకు పోక దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు స్థానిక ప్రజలు పడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రజాదర్బార్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించడానికి రావడం జరిగింది అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సబ్ జైలుకు డ్రైనేజీ వ్యవస్థ లేదని, పక్కనే ఆర్టీసీ బస్టాండ్ ఉండటంతో ఎటు నుంచి డ్రైనేజీ వేస్తే సబ్ జైలుకు బాగుంటుందో పరిశీలించడానికి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వారి సహాయాన్ని కూడా ఆర్టీసీ ద్వారా అందించడానికి విచ్చేశారు అన్నారు. సబ్ జైలుకు మంత్రి కొల్లు రవీంద్ర సారధ్యంలో డ్రైనేజీ, రోడ్డు అన్ని వసతులు కల్పించే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం సారధ్యంలో సబ్ జైలుకు అవసరమైన సౌకర్యా లు అన్ని మంత్రి కొల్లు రవీంద్ర కల్పిస్తారు అన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నంలో భాగంగా,అధికారులు విస్తృతంగా తనిఖీలు...



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 26**

నిషేధిత ప్లాస్టిక్ నిరోధానికి సిఏం సి ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది శనివారం నాడు ఒకటవ డివిజన్ లో విస్తృత తనిఖీలు చేపట్టారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశాల మేరకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సి. హెచ్.రమణారావు ఆధ్వర్యంలో జరిగిన విస్తృత తనిఖీలు. ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, బాక్సులు, గ్లాసులు మొదలైనవి)స్వాధీనం పరుచుకు న్నారు. ప్రధాన వాణిజ్య ప్రాంతాలు,మార్కెట్లు, రెస్టారెంట్లు మరియు దుకాణా లపై ప్రత్యేక బృందాలు దాడులు చేశాయి. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ ప్లేట్లు, కప్పులు వంటి నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకంపై అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో,అనేక దుకాణాలు మరియు వ్యాపార సంస్థలు నిషేధిత ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. వీటిలో కొన్నింటికి భారీ జరిమానాలు విధించగా, మరికొన్నింటికి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా చిన్నపాటి కిరాణా దుకాణాలు, పండ్ల విక్రయదారులు మరియు వీధి వ్యాపా రులు ఇంకా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోలేదని అధికారులు గుర్తించారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిరోధం చాలా ముఖ్యం...**

పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు మా తనిఖీలు కొనసాగుతాయి. ప్రజలు మరియు వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులుగా పునర్వి నియోగపరచదగిన వస్తువులను ఉపయోగించాలని మేము కోరుతున్నాము" అని పట్టణ పురపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది నెలలుగా ప్లాస్టిక్ నిరోధక చట్టాలను కఠినతరం చేసినప్పటికీ,పట్టణంలో ప్లాస్టిక్ వాడకం ఇంకా పెద్ద సమస్యగానే ఉంది. ఈ విస్తృత తనిఖీల ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని మరియు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శానటరి ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణరావు స్పష్టం చేశారు.

# చేనేత ఉద్యమ సూరీడు 'ప్రగడ కోటయ్య'

**చీరాలలో ఘనంగా ప్రజాబందు ప్రగాఢ కోటయ్య జయంతి.**

**ప్రగాఢ కోటయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించినా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య .**



**చీరాల,పెన్ పవర్,జులై 26**

చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ 'ప్రగడ కోటయ్య' కై దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శనివారం ప్రజాబంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలో పగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చేర్మెన్ మించాల సాంబశివరావు,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘనా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అబివృదికై గాక రైతాంగ , బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్నిఎమ్మెల్యే కొండయ్య ఈసందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు . స్థాపింపచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య ,,, చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు .నాటికీ,నేటికీ వ్యక్తిగతంగానూ ,రాజకీయంగానూ అయన స్ఫూర్తితో ముందుకుసాగుతామన్నారు .ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం

## చెరుకూరి తిరపతిరావు





**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు హిందూ కాలేజ్ సెంటర్ వద్దగల అమర జవానుల స్మారక చిహ్నం వద్ద, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరపతిరావు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణశీల ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ సూపర్నెంట్ ఆనందరావు, క్యాంటీన్ మేనేజర్ శంకరయ్య, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, మాజీ సైనికుడు తోట శ్రీనివాసరావు అనేకమంది మాజీ సైనికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించాము 1999 జూలై 26 అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో భారత వీర సైనికులు తమ త్యాగాలతో, పాకిస్తాన్ ను ఓడించి మువ్వన్నెల జెండా ఎగురవేసిన రోజు మన సైనికుల వీరోచిత పోరాటంతో విజయం సాధించిన జూలై 26ను మనందరం కార్గిల్ విజయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1998-1999 పాకిస్తాన్డ భారతదేశం మధ్య జరిగిన యుద్ధంలో 527 మంది సైనికులు అమరులవ్వగా వారి త్యాగాలకు ప్రతీకగా వారికి ఈరోజు నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శులు తోట శ్రీనివాసరావు, బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ ఈదర శ్రీనివాసరెడ్డి, కుమార్ గౌడ్, సురేష్, సాధు రామకృష్ణ, జితేంద్ర గుప్తా, సురేష్ జైన్, కుద్దూస్, రఫీ, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఆధునీకరణ

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై,26**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా సైన్స్ ల్యాబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి శనివారం ప్రారంభోత్సవం చేసినట్లు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు,బేబీ, శ్రీనివాసరావు,కిషోర్ లు తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ విద్యార్థిని, విద్యార్థులను భావిశాస్త్ర వేత్తలుగా తయారు చేయడానికి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని ఆ లవరచ్చు కోవడానికి దోహదం చేస్తుందని అన్నారు."ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, ఎస్టేట్ బాబు,శివరామకృష్ణ, వెంకటస్వామి. తదితరులున్నారు.





# తిరుపతిలో 'కింగ్ డమ్' ఈవెంట్.. విజయ్ దేవరకొండకు నిరసన సెగ



**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ , భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కింగ్ డమ్' . పాన్ ఇండియా మూవీగా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా తిరుపతిలో ఈరోజు ( జూలై 26, 2025 ) భారీ ఈవెంట్ ను మూవీ మేకర్స్ సిద్ధం చేశారు. అయితే విజయ్ కు ఊహించని పరిణామం ఎదురైంది. గిరిజన సంఘాల నుంచి నిరసన సెగ తగిలింది.గతంలో విజయ్ దేవరకొండ ఓ కార్యక్రమంలో గిరిజనులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలకు విజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజనులను ఉగ్రవాదులతో పోల్చి మాట్లాడడం తగని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

మరో ఐదు రోజుల్లో సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో తిరుపతిలో భారీ ఈవెంట్ ను మూవీ మేకర్స్ ఏర్పాటు చేశారు. ఈ వేదిక మీద నుంచే 'కింగ్ డమ్' ట్రైలర్ ను లాంచ్ చేయనున్నారు. గిరిజన సంఘాల నిరసన నేపథ్యంలో ఈ కార్యక్రమం జరిగే వేదిక వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ కింగ్ డమ్ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకున్న ఈ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' అనే కొత్త టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ సినిమాకు తెలుగులో 'ఎన్టీఆర్', తమిళంలో 'సూర్య', హిందీలో ' రణ్ బీర్ కపూర్' వాయిస్ ఓవర్స్ ఇచ్చారు. ఈ సినిమా హిందీ డబ్బింగ్ వెర్షన్ ను ఏఏ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తుంది.

ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన భాగ్యశ్రీ బోర్సే నటించింది. సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటించారు. ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్స్ - ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాలకాలపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. హై ఆక్టేన్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించారు. జూలై 31న భారీ అంచనాలతో వస్తున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సందడి చేస్తుందో చూడాలి మరి.

# ఆధార్ లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బు సేఫేనా అసలు నిజం ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో కోట్ల మంది ప్రజలు తమ ఆధార్ కార్డులను బ్యాంక్ ఖాతాలకు లింక్ చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు గ్యాస్ సబ్సిడీ నుంచి వివిధ స్కీమ్స్ కింద డీబీటీ చెల్లింపులు నేరుగా చేసేందుకు ఆధార్-బ్యాంక్ ఖాతా లింకింగ్ తప్పనిసరిగా మార్చటమే దీనికి కారణం. అయితే ఈ క్రమంలో చాలా మందికి తమ డబ్బు సేఫ్టీ పై ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆర్థిక మోసగాళ్లు దీనిని ఆయుధంగా మార్చుకుని తమ ఖాతాలు ఖాళీ చేస్తారనే భయాలు చాలా మందిని వెంటాడుతున్నాయి. ప్రజలకు ఉన్న భద్రతాపరమైన అనుమానాలపై ఆధార్ సంస్థ యూఐడీఏఐ స్పందించింది. ఆధార్ వివరాలను బ్యాంక్ ఖాతాకు లింక్ చేసినంత మాత్రాన అది వేరే వ్యక్తులకు మీ ఖాతాలోని డబ్బుకు యాక్సెస్ ఇవ్వదని పేర్కొంది. ఆధార్ ద్వారా ఏదైనా ఆర్థిక లావాదేవీని చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. ఆధార్ కేవలం ఇతర సేవల కోసం వెరిఫికేషన్ ఓటీపీ, బయోమెట్రిక్ సేవలను మాత్రమే అందిస్తుందని చెప్పింది. మీ ఆధార్ కార్డ్ నంబర్ వేరేవారికి తెలిసినంత మాత్రాన దాంతో మీ బ్యాంక్ ఖాతాల్లోని డబ్బు దొంగిలించటం కుదరదని యూఐడీఏఐ చెబుతోంది.ఆధార్ వ్యవస్థ తగిన రక్షణను కలిగి ఉంటుందని తెలిసిందే. ఆధార్ వ్యవస్థను సురక్షితంగా తయారు చేసినప్పటికీ, ప్రజలు తెలియకుండానే సున్నితమైన సమాచారాన్ని సమర్పిస్తే దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. స్కామర్లు కస్టమర్లకు కాల్ చేయడం ద్వారా లేదా జనరేట్ చేయబడిన లింక్‌లను పంపడం ద్వారా %యూ%లు లేదా బ్యాంక్ పాస్‌వర్డ్‌లను నమోదు చేసేలా మోసగించవచ్చు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన లోపం వల్ల మాత్రమే ఇక్కడ స్కామ్స్ జరిగే అవకాశం ఉంది. ప్రజలు తమ యూఐడీఏఐ ఆధార్ బయోమెట్రిక్స్ ను లాకింగ్ చేసుకోవటం ద్వారా ఏదైనా లావాదేవీ కోసం మీ బయోమెట్రిక్ డేటాను దొంగరు వినియోగించటం కుదరదు.ఇతరులకు ఆధార్, పాన్ కార్డ్ వివరాలు, బ్యాంక్ ఓటీపీలు, సీవీవీ నంబర్లను అందించకుండా ఉండటం ద్వారా బ్యాంకులోని డబ్బును సేఫ్ గా ఉంచుకోవచ్చు. ఏదైనా ఆధార్ ఆధారిత లావాదేవీపై హెచ్చరికను స్వీకరించడానికి మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను మార్చుకోవటం ఉత్తమం. అలాగే మీ ప్రమేయం లేకుండా వినియోగం గురించి మీకు మెయిల్ లేదా ఎస్ఎమ్ఎస్ ద్వారా సమాచారం వస్తే వెంటనే దానిపై కంప్లయింట్ ఇవ్వటం మంచిది.

# కోబ్రాను కొరికి చంపిన ఏడాది బుడ్డోడు..బీహార్?లో వింత ఘటన



**హైదరాబాద్ పెన్ పవర్:** బీహార్‌లో వింత ఘటన.. సాధారణంగా పాము కరిస్తే మనుషులు చనిపోతారు.. కోబ్రాలాంటి విష నాగు పాములు కరిస్తే పెద్దవారే నిమిషాల్లో చనిపోతారు..కానీ ఇక్కడ అంతా రివర్స్..ఏడాదిన్నర వయస్సున్న చిన్నోడు కోబ్రా పామును లాలి పాప్ లా నమిలేశాడు..పాము స్పాట్ డెడ్.ఈ వింతైన,నమ్మశక్యం కాని సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. అది బీహార్ లోని ఓ కుగ్రామం బెట్టియా. ఆ గ్రామానికి చెందిన ఏడాదిన్నర వయసున్న గోవింద అనే బాలుడు ఇంటి బయట ఆడుకుంటుండగా ఈ ఘటన జరిగింది.. స్థానికంగా గెహువాన్ అనే పిలువబడే కోబ్రా గోవింద దగ్గర రావాడంతో దాంతో ఆట లాడటం మొదలు పెట్టాడు..కోబ్రా బాలుడి చేతికి చుట్టుకోవడంతో విడిపించుకునే ప్రయత్నంలో దానిని నోట్లో పెట్టుకొని కొరికాడు.. ఇంకేముంది పాము అక్కడికక్కడే చనిపోయింది.. అయితే ఈఘటనలో బాలుడు గోవిందకు ఏమైందో తెలుసా..ఈ ఘటన తర్వాత బాలుడు గోవింద స్పృహతప్పి పడిపోయాడు.. బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు చికిత్స కోసం అతన్ని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (PHC) తరలించారు.అక్కడ నుంచి అతన్ని మెరుగైన చికిత్స కోసం బెట్టియాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ,ఆసుపత్రికి తరలించారు."గోవింద ఇంటి బయట ఆడుకుంటుండగా గెహువాన్ (కోబ్రాను స్థానిక పదం ) అతని దగ్గరకు వచ్చింది. ఆశ్చర్యకరంగా బాలుడు పామును నోట్లో పెట్టుకొని కొరికాడు. అది అక్కడికక్కమే మరణించింది " అని గోవింద తల్లిదండ్రులు, స్థానికులు చెప్పారు. GMCH వైద్యులు ఆ బాలుడు ఇప్పుడు కోలుకుంటున్నారని, అబ్జర్వేషన్ లో ఉంచామని చెప్పారు. అయితే ఇక్కడ అద్భుతం ఏంటంటే.. వైద్య పరీక్షలలో పిల్లవాడి శరీరంలో ఎలాంటి విషం లేదని తేలింది. ఈ వింతైన,మ్మశక్యం కాని సంఘటన స్థానికులను,డాక్టర్లను ఆశ్చర్యపరిచింది.చాలామంది దీనిని ఓ అద్భుతం అంటున్నారు. విషపూరిత పాముతో ఇంత ప్రమాదకరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఆ పిల్లవాడు ప్రాణాలతో బయటపడటం నిజంగా ఆశ్చర్యం. ఆ ప్రాంతంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# శృంగారంలో సుఖపెట్టడం లేదని భర్తను చంపేసింది



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధానిలో ఒక దారుణమైన ఘటన వెలుగుచూసింది. తన భర్తను హత్య చేసిన ఆరోపణలతో ఢిల్లీ పోలీసులు ఒక మహిళను అరెస్టు చేశారు. తొలుత ఇది ఆత్మహత్యగా భావించినప్పటికీ, విచారణలో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. ఈ ఘటన వివాహ బంధాల్లో భావోద్వేగ నియంత్రణ, కమ్యూనికేషన్ లోపాలు ఎంత ప్రమాదకరంగా మారొచ్చో మరోసారి స్పష్టం చేసింది.

**మొదట ఆత్మహత్యగా నటన**

నిందితురాలైన భార్య, తన భర్తను తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తీసుకెళ్లింది. అతను తనను తానే గాయపరుచుకున్నాడని వైద్యులకు చెప్పింది. అయితే అతడి శరీరంపై ఉన్న గాయాలు స్వయంగా చేసుకున్నవిగా అనిపించకపోవడంతో వైద్యులకు అనుమానం కలిగింది. దీంతో పోలీసులు కేసును లోతుగా పరిశోధించడం ప్రారంభించారు.

**గూగుల్ సెర్చ్ హిస్టరీలో షాకింగ్ విషయాలు**

పోలీసులు ఆమె ఫోన్‌ను పరిశీలించగా, అక్కడ "హత్య చేయడం ఎలా?", "డిజిటల్ ఆధారాలు ఎలా మాయం చేయాలి?", "విష ప్రయోగం ఎలా చేయాలి?" వంటి శోధనలు కనిపించాయి. ఈ షాకింగ్ ఆధారాలతో పోలీసులు ఆమెను ప్రశ్నించగా, ఆమె హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.

**వివాహ జీవితం వల్ల తలెత్తిన అసంతృప్తి**

పోలీసుల సమాచారం మేరకు, ఆమె భర్తతో తన సంబంధం గత కొంతకాలంగా మానసికంగా, శారీరకంగా అసంతృప్తికరంగా మారిందని నిందితురాలు ఆరోపించింది. శృంగారంలో తనను ఏమాత్రం సుఖపెట్టడం లేదని భర్తతో గొడవ పెట్టుకుంటోంది. ఈ కారణంతోనే విడిపోయేందుకు లేదా కౌన్సిలింగ్‌కు వెళ్లే బదులు ఆమె హింసనే మార్గంగా ఎంచుకున్నట్లు వెల్లడించింది.

**భావోద్వేగాల అసహనం... దారుణానికి దారి**

ఈ ఘటన మనసులోని ఆవేశాలను, సెక్సువల్ అసంతృప్తిని విస్మరిస్తే అవి ఎంతటి తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయో మరోసారి స్పష్టం చేసింది. వివాహ సంబంధాల్లో సమస్యలు తలెత్తినప్పుడు, అవి చిన్నవి కావొచ్చు కానీ నిర్లక్ష్యం చేస్తే వాటి ప్రభావం తీవ్రంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మార్గదర్శనం అవసరం**

ఈ సందర్భంలో నిపుణులు చెబుతున్నది "వ్యక్తులు తమకు తామే తీర్పు చెప్పుకునే స్థితికి చేరకూడదు. ఒకరి బాధను మరొకరు అర్థం చేసుకోవాలి. కౌన్సిలింగ్, థెరపీ, లేదా అవసరమైతే శాంతియుతంగా విడిపోవడమే ఉత్తమ మార్గం."

**చట్టపరమైన విచారణ కొనసాగుతుంది**

ప్రస్తుతం నిందితురాలు పోలీసుల అదుపులో ఉంది. ఈ హత్య ప్లాన్ ప్రకారం జరిగిందా లేక అప్పటికప్పుడు తలెత్తిన గొడవల నేపథ్యంలో సంభవించిందా అనే కోణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ ఘటన మనం భావోద్వేగాలను, సంబంధాలలో సమస్యలను ఎలా ఎదుర్కోవాలో లోతుగా ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. ఓపిక, స్పష్టతతో మాట్లాడటం, సహనంగా ఉండటం.. అవసరమైతే ప్రొఫెషనల్ సహాయం తీసుకోవడం తప్పనిసరి. ఒకరి జీవితాన్ని నాశనం చేయడం ఎప్పటికీ పరిష్కారం కాదు.

# రాజ్ భవన్ లోకి రాజు గారు.. ఆ భవనం విశేషాలు చాలా...



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులు అవ్వడంతో అక్కడి రాజ్ భవన్ ఒక్కసారిగా వార్తాల్లోకి వచ్చేసింది. దేశంలో ప్రతి రాష్ట్రానికి రాజ్ భవన్ ఉన్నప్పటికీ తెలుగు వారు.. ముఖ్యంగా విజయనగరం రాజుగా చిరపరిచితులైన అశోక్ గజపతిరాజుకు ఆతిథ్యం ఇస్తున్న రాజ నివాసం విశేషాలు తెలుసుకునేందుకు ఎక్కువ ఆసక్తి కనిపిస్తోంది. గతంలో చాలా మంది తెలుగు ప్రముఖులు గవర్నర్లుగా పనిచేశారు. ఇప్పుడు పనిచేస్తున్నారు. కానీ, విజయనగర రాజ వంశానికి చెందిన అశోక్ గజపతిరాజు ఒక కోటను వదిలి మరో కోటలో అడుగు పెట్టడంతో ఈ చర్చ ఎక్కువగా జరుగుతోంది.

**1540లో నిర్మాణం**

శనివారం గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం గవర్నర్ అధికారిక నివాసమైన గోవా రాజ్ భవన్ లోకి అడుగుపెట్టారు. 88 ఎకరాల పెద్ద స్థలంలో నిర్మించిన ఆ అపురూప కట్టడం దేశంలో విలాసవంతమైన రాజభవనుల్లో ఒకటిగా చెబుతారు. ఈ ప్యాలెస్ కు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. పోర్చుగీసు వాళ్లు గోవాను పాలించిన సమయంలో 1540లో ఈ కోటను నిర్మించారు. ఈ భవనాన్ని 'కాబో రాజ్ నివాస్'గా పిలిచేవారు.

**రెండు నదుల మధ్యన..**

పోర్చుగీసు పాలనలో ఈ కోటను 'పలాసియో డో కాబో' అని పిలిచేవారు, వాళ్ల గవర్నర్ జనరల్స్ ఇక్కడే నివసించేవారు. గోవాకు స్వాతంత్ర్యం వచ్చాక, ఇది 'కాబో రాజ్ నివాస్'గా మారింది. గోవాలో ఇది చాలా పాత, ముఖ్యమైన భవనాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. అరేబియా సముద్రంలోకి వెళ్లినట్లు ఉండే ఓ కొండ చివరన ఈ ప్యాలెస్ ను నిర్మించారు. మాండవి, జువారీ నదులు సముద్రంలో కలిసే చోట నిర్మించిన ఈ భారీ భవనం చూసేందుకు చాలా అందంగా ఉంటుంది. మొదట నదుల ద్వారా వచ్చే ఓడలను పర్యవేక్షించడానికి, రక్షించడానికి దీన్ని ఒక కోటగా కట్టారు. ఇక్కడ నుండి మాండవి బే, అగువాడ కోట, మోర్మగావ్ నౌకాశ్రయం చాలా అందంగా కనిపిస్తాయి.

**రెండు అంతస్తుల భవనం..**

రెండు అంతస్తుల ఈ భవనం కింది అంతస్తులో గవర్నర్ కార్యాలయం, ఆయన నివాసం, కొన్ని అతిథి గదులు ఉంటాయి. పై అంతస్తులో పెద్ద దర్బార్ హాల్, సమావేశాలకు ఉపయోగించే హాళ్లు, విందులకు వాడే హాళ్లు ఉన్నాయి. ప్యాలెస్ లోపల అనేక పురాతన వస్తువులు ఉన్నాయి. బోహేమియన్ షాన్డిలియర్‌లు, చైనా పింగాణీ వస్తువులు, వెండి వస్తువులు, చెక్క ఫర్నిచర్ ఉన్నట్లు చెబుతున్నారు. ఇక హిందూ దేవతలు, దేవాలయాల బొమ్మలతో చెక్కిన కుర్చీలు హిందువులు, క్రైస్తవుల మధ్య ఉన్న స్నేహానికి ప్రతిబింబంగా చెబుతారు. పోర్చుగీసు చిహ్నాలున్న 300 ఏళ్ల నాటి ఐదు పొడవైన క్యాంటోనీస్ వాజులు, రెండు పెద్ద క్యాంటోనీస్ గిన్నెలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణలు.

# చైనా జల దురాక్రమణ: బ్రహ్మపుత్రపై భారత్‌కు పెను ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్థిక, సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద శక్తిగా చైనా వేగంగా ఎదుగుతోంది. అయితే ఈ ఎదుగుదలకు చైనా అనుసరిస్తున్న విధానాలు మాత్రం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తన పొరుగు దేశాలను, ప్రత్యేకించి ఆసియాలో తనకు పోటీగా ఉన్న భారత్‌ను అణగదొక్కేందుకు చైనా రకరకాల కుటిల ప్రణాళికలు రచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న భారీ ఆనకట్ట భారత్‌కు పెను ప్రమాదంగా మారింది.

**బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యాం: భారత్‌కు సవాలు**

చైనా తాజాగా టిబెట్ ప్రాంతంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోఎలక్ట్రిక్ డ్యాం నిర్మాణాన్ని చేపట్టింది. ఐదు దశల్లో నిర్మితమవుతున్న ఈ డ్యాం ద్వారా ప్రపంచంలోనే అత్యధిక జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఇది కేవలం విద్యుత్ ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాదని, భౌగోళికంగా, రాజకీయంగా, భద్రతా పరంగా భారత్‌కు తీవ్రమైన సవాలుగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**భారత్‌కు భౌగోళిక ప్రమాదాలు**

బ్రహ్మపుత్ర నది ఎగువ భాగంపై చైనాకు ఆధిపత్యం ఉంది. నది క్యాచ్‌మెంట్ ఏరియాలో చైనాకు 34 శాతం, భారత్‌కు 39 శాతం వాటా ఉన్నప్పటికీ, ఎగువ దేశంగా ఉన్న చైనా లోయర్ రైపేరియన్‌గా ఉన్న భారత్‌పై పూర్తి నియంత్రణ సాధించగలదు. ఈ డ్యాం వల్ల అరుణాచల్ ప్రదేశ్, అస్సాం వంటి రాష్ట్రాలు వర్షాకాలంలో భారీ వరదల బారిన పడే అవకాశం ఉంది. మరోవైపు, వేసవిలో నీటి కొరత, పంట నష్టం, తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అంతేకాక, హిమాలయాల్లో ఇలాంటి భారీ నిర్మాణాలు భూకంపాలకు దారితీస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ డ్యాం ధ్వంసమైతే, తూర్పు భారతదేశానికి తీరని నష్టం తప్పదని భౌగోళిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అంతర్జాతీయ ఒప్పందం లేకపోవడం ప్రధాన సమస్య**

చైనా, భారత్ మధ్య ఇప్పటివరకు నీటి పంపిణీపై ఎలాంటి అధికారిక ఒప్పందం లేదు. ఐక్యరాజ్య సమితి 1997లో రూపొందించిన ఇంటర్నేషనల్ వాటర్ కోర్సెస్ కన్వెన్షన్పై చైనా సంతకం చేయకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఇది చైనాకు బ్రహ్మపుత్ర నదిపై నియంత్రణను పూర్తి స్వేచ్ఛతో వినియోగించుకునే అవకాశం కల్పిస్తోంది. దీనితో భారత్ ఏమీ చేయలేని స్థితిలో పడిపోయిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**చైనా అసలైన లక్ష్యం ఏమిటి?**

జలవిద్యుత్ ఉత్పత్తికి తోడుగా బ్రహ్మపుత్ర నీటిని ఉత్తర చైనాలోకి మళ్లించేందుకు చైనా యోచిస్తోంది. ఇది తక్కువ వర్షపాతం కలిగిన ప్రాంతాల్లో నీటి అవసరాలు తీర్చడమే కాక, పారిశ్రామిక విస్తరణకు కూడా తోడ్పడుతుంది. అయితే, ఇది బహుశా భారత్‌ను నీటి కొరతతో అణగదొక్కే పక్కా వ్యూహంగా కూడా ఉండవచ్చునని నిపుణులు అనుమానిస్తున్నారు.

**పరిష్కారం ఏంటి?**

ఇలాంటి పరిణామాల నేపథ్యంలో భారత్, చైనా మధ్య బ్రహ్మపుత్ర నీటి వనరులపై అధికారిక ఒప్పందం అవసరం. అందులో నీటి విడుదల నియమాలు, ప్రమాద నివారణ చర్యలు, నష్ట బాధ్యత అంశాలను స్పష్టంగా పేర్కొనాలి. సరైన చర్చలు లేకపోతే, ఇప్పటికే ఉన్న సరిహద్దు వివాదాల మధ్య ఈ జలసమస్య మరింత ఉద్రిక్తతకు దారితీయవచ్చు. ఈ పరిస్థితుల్లో భారత్‌కు జలయుద్ధం తప్పదు అనే భయాలు వ్యక్తమవుతున్నాయి. చైనా చేపట్టిన ఈ డ్యాం నిర్మాణం కేవలం ఓ ఇంజినీరింగ్ ప్రాజెక్ట్‌గా చూడదగినది కాదు. ఇది భారత భద్రత, ఆర్థిక వ్యవస్థ, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపగల రాజకీయ ఆయుధం. భారత్ తక్షణమే డిప్లొమాటిక్ స్థాయిలో చర్చలు ప్రారంభించి, చైనాతో సరైన ఒప్పందాలు చేసుకోవాలి. లేకపోతే, భవిష్యత్‌లో మనకు నీటిపై యుద్ధం తప్పదన్న దుస్థితి ఎదురవచ్చు.

## స్టోక్స్ సెంచరీ... తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లండ్ 669 ఆలౌట్... టీమిండియా ముందు అగ్నిపరీక్ష

ఓల్డ్ ట్రాఫర్డ్ లో భారత్-ఇంగ్లండ్ నాలుగో టెస్టు

పరుగుల పండుగ చేసుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లు

మొన్న రూట్ సెంచరీ... నిన్న స్టోక్స్ సెంచరీ

తేలిపోయిన భారత బౌలర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫర్డ్ స్టేడియంలో జరుగుతున్న నాలుగో టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ పట్టు బిగించింది. ఇంగ్లండ్ 669 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ ను ముగించింది. తద్వారా కీలకమైన 311 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. భారత్ తొలి ఇన్నింగ్స్ లో 358 పరుగులకే ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్: తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లండ్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. జాక్ క్రాలీ (84), బెన్ డకెట్ (94) అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. ఆ తర్వాత ఓలీ పోప్ (71) కూడా రాణించాడు. మూడో రోజు ఆటలో జో రూట్ (150) సెంచరీ హైలైట్ కాగా, నాలుగో రోజు ఆటలో కెప్టెన్ బెన్ స్టోక్స్ (141) సెంచరీ మెరుపులు అందరినీ అలరించాయి. చివర్లో బ్రైడెన్ కార్స్ కూడా దూకుడుగా ఆడడంతో ఇంగ్లండ్ స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. కార్స్ 54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 47 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బ్యాటర్ల విజృంభణ ముందు భారత బౌలర్లు తేలిపోయారు. బుమ్రా, సిరాజ్ వంటి సీనియర్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోగా, శార్దూల్ ఠాకూర్ ఒక్క వికెట్టు కూడా తీయలేకపోయాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు తీయగా, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అన్షుల్ కంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీసుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లండ్ 311 పరుగుల భారీ ఆధిక్యంలో ఉండటంతో, భారత్ ఈ మ్యాచ్‌లో నిలబడాలంటే అద్భుతాలు చేయాల్సి ఉంటుంది.

## మాంచెస్టర్ టెస్టులో విఫలం.. తొలిసారి బుమ్రా ఖాతాలో చెత్త రికార్డ్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ తో మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. 33 ఓవర్లు వేసిన రెండు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. వీటిలో ఒక్కటి కూడా టాపార్డర్ వికెట్ లేదు. బుమ్రా విఫలం కావడంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో భారీ ఆధిక్యం దిశగా దూసుకెళుంది. ఈ మ్యాచ్ లో 33 ఓవర్లలో 112 పరుగులు సమర్పించుకున్న బుమ్రా ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.తన టెస్ట్ క్రికెట్ కెరీర్ లో తొలిసారి 100 పరుగులు పైగా ఇచ్చాడు. ఇప్పటివరకు టెస్ట్ కెరీర్ లో 47 టెస్టులాడిన బుమ్రా.. 100కి పైగా పరుగులివ్వడం ఇదే తొలిసారి.





ఈ మ్యాచ్ లో బుమ్రా ఒక్క బంతికి కూడా 140 కి.మీ వేగంతో విసరలేకపోయాడు. పని భారం కారణంగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో మూడు టెస్ట్ మ్యాచ్ లే ఆడతానని చెప్పిన బుమ్రా.. చివరి టెస్ట్ ఆడతాడో లేదో చూడాలి.బుమ్రాతో పాటు మిగిలిన బౌలర్లు కూడా విఫలం కావడంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ ఆధిక్యం 290 పరుగులకు చేరింది. నాలుగో రోజు స్టోక్స్ సెంచరీ చేయడంతో ఇంగ్లాండ్ వేగంగా పరుగులు రాబట్టింది. ఈ

ఓవరాల్ గా 33 ఓవర్లలో 112 పరుగులు ఇచ్చి జెమీ స్మిత్, డాసన్ వికెట్లు తీసుకున్నాడు. నాలుగో రోజు ఉదయం డాసన్ వికెట్ తీసి టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. ఈ సిరీస్ లో ఆడిన రెండు టెస్టుల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన బుమ్రా.. నాలుగో టెస్టులో వికెట్లు తీయడంలో విఫలమయ్యాడు. దీనికి తోడు ఈ పేసర్ బౌలింగ్ ను ఇంగ్లాండ్ బ్యాటర్లు అలవోకగా ఆడేశారు. క్రమంలో ఇంగ్లాండ్ ఆధిక్యం 300 కు చేరడం ఖాయంగా మారింది. ప్రస్తుతం క్రీజ్ లో స్టోక్స్ (134), కార్స్ (37) ఉన్నారు. ఓవర్ నైట్ బ్యాటర్ డాసన్ 26 పరుగులు చేసి బుమ్రా బౌలింగ్ లో ఔటయ్యాడు. భారత బౌలర్లలో సుందర్, జడేజా, బుమ్రా తలో రెండు వికెట్లు తీసుకున్నారు. కంబోజ్,సిరాజ్ లకు ఒక వికెట్ దక్కింది.

## సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్.. ACC చైర్మన్ నుంచి అధికారిక ప్రకటన






**హైదరాబాద్ పెన్ పవర్:**ఆసియా కప్ 2025పై సస్పెన్స్ వీడింది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు ఆసియా కప్ 2025 జరుగుతుంది. ఈ విషయాన్ని శనివారం (జూలై 26) ఆసియా క్రికెట్ కౌన్సిల్ ) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ అధికారికంగా ప్రకటించాడు. మరోసారి హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్ జరుగుతుందని కన్ఫర్మ్ చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. జూలై 24న ఢాకాలో జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. 2026లో భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ జరుగుతుండడంతో ఈ టోర్నీని టీ20 ఫార్మాట్ లో నిర్వహించనున్నారు. కేవలం డేట్స్ మాత్రమే ప్రకటించబడ్డాయి. టోర్నమెంట్ షెడ్యూల్ త్వరలో రిలీజ్ చేయనున్నారు. "యూఏఈలో ACC మెన్స్ ఆసియా కప్ 2025 తేదీలను ధృవీకరించినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరుగుతుంది. అద్భుతమైన క్రికెట్ కోసం మేము ఎదురుచూస్తున్నాము. షెడ్యూల్ చేయబడిన వివరాలు త్వరలో వెలువడతాయి". అని ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ నఖ్వీ శనివారం (జూలై 26) సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఈ ఎడిషన్‌లో మొత్తం ఎనిమిది జట్లు ఆడబోతున్నాయి. ఇండియా, పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, యూఏఈ, హాంకాంగ్, ఒమన్ జట్లు ఈ మెగా టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. షెడ్యూల్ ప్రకారం మొత్తం 19 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండియా , పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్ లు జరిగే అవకాశం కలిగించేందుకు ఈ విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ లన్నీ తటస్థ వేదికైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖాజు%)లో జరగనున్నట్టు తెలుస్తుంది.

## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ

ప్రియా నీలిరంగు చీరలో మెరిసిపోయింది, చక్కదనం ఎప్పుడూ స్టైల్‌గా పోదు





గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు.కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైష్ణవి చైతన్య ఆమె ధరించే ప్రతి చీరను నిజంగానే రాక్ చేస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com